


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

మంగళవారం | 30 జూలై 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 241

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, అషాఢమాసం బహుళ దశమి రా.6.48, కృత్తిక మ.1.24, వర్జ్యం తె.4.52
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.43 వరకు

## అగ్నిపథ్‌పై

# రాహుల్ వర్సెస్ రాజ్‌నాథ్



- పరిహారం ఇస్తామని ఇన్సూరెన్స్ సొమ్ము ఇచ్చారు
- కేంద్రం ఆధునిక చక్రవ్యూహం నిర్మించింది : రాహుల్
- రాహుల్ తప్పుదోవ పట్టిస్తున్నారన్న రాజ్‌నాథ్
- పార్లమెంటులో ప్రకటనకు రెడీ అన్న రక్షణ మంత్రి




6లో

## త్వరలో రాజముద్రతో

# పాసు పుస్తకాలు

- జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా
- పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..?
- రెవిన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు


త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు.



2లో

## ఫ్లాట్‌గా ముగిసిన

## స్టాక్ మార్కెట్‌లు



5లో

- అమ్మకాల ఒత్తిళ్లతో ప్రభావితమైన సెన్సెక్స్, నిఫ్టీ
- ఉదయం ట్రేడింగ్‌లో జీవనకాల గరిష్ఠాలను తాకిన సూచీలు
- లాభాల బాటలో పయనించిన ఆటోమొబైల్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఇంధన షేర్లు

## విద్యుత్ కొనుగోళ్లపై

# సీఎం రేవంత్ నిప్పులు

- తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం
- ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ ఏర్పాటు సమయంలో ఉత్పత్తి చేసే సంస్థలు
- కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్లడంతో తీవ్ర సంక్షోభం
- కేసీఆర్ అసెంబ్లీలో కట్టె పట్టుకొని విద్యుత్ సంక్షోభం
- జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన
- జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా
- కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజూ వాడీవేడిగా కొనసాగుతున్నాయి. శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆల్రెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉంది. ఈ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. సత్య హరిచంద్రుడి వంశంలో పుట్టాం. ఆయన తర్వాత కేసీఆర్ అన్నట్లు.. విద్యుత్ కొనుగోళ్ల మీద విచారణ అడిగారు. ప్రభుత్వం ఆమోదించింది. జస్టిస్ నర్సింహారెడ్డిని నియమించడం జరిగింది. మాజీ సీఎం, మాజీ మంత్రులను విచారణకు వచ్చి వాదనని వినిపించే ప్రయత్నం చేశారు. సుప్రీం కోర్టు కమిషన్ కొనసాగించల్సిందే అని.. చైర్మన్ను మార్చండి అని సూచించింది.

వివరాలు-7లో

## రాహుల్ ప్రసంగంపై సభలో దుమారం

- మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్న రాహుల్
- పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం
- రాహుల్‌కు సభా నియమాలు తెలియవన్న మంత్రి కిరణ్ రిజిజు
- అధికార పక్షం వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్న రాహుల్



6లో

## రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ

# 2029 కల్లా గృహాలు



2లో

- వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం
- కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ల నిర్మాణం
- ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయం
- రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణలో రెండో విడత

# రైతు రుణమాఫీ

- నేటి నుంచి రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ
- లక్ష నుండి లక్షన్నర వరకు రుణ మాఫీ
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



వివరాలు-7లో

## ఆగస్టు 1, 2న బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?

- జగదీష్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- విద్యుత్‌పై మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది : సీఎం
- దమ్ముంటే చర్చకు నిలబడాలన్న రేవంత్ రెడ్డి



6లో

## అంతా ఇంతే!




నాకు అనుమానం మాజీలపై కేసులు నమోదవుతున్నాయ్ సార్

## రాజకీయాలకు అతీతంగా

# అకడమిక్ క్యాలెండర్

- విడుదల చేసిన మంత్రి నారా లోకేష్
- నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన
- ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం
- కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్



2లో

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు.

## గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లను

# నాశనం చేసింది



3లో

- కారణం లేకుండానే టిడ్కో ఇళ్లను తగ్గించేసింది
- రాబోయే మూడు నెలల్లో టిడ్కో ఇళ్లకు మౌళిక వసతుల కల్పనకు ప్రయత్నాలు చేస్తున్నాం
- ప్రజలు కట్టిన పన్నుల డబ్బులన్నీ వైసీపీ ప్రభుత్వం వాడేసింది
- రాజధాని రైతులకు త్వరలోనే కౌలు డబ్బులు విడుదల చేస్తామని సీఎం చెప్పారు

## పులులను సంరక్షణ దిశగా

# ప్రణాళికలు సిద్ధం చేయండి

- టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు
- పులుల వేట... స్మగ్లింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తాం
- పులులను కాపాడితే... అవే అడవులను రక్షిస్తాయి... పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది
- పులుల దినోత్సవం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

అడవిలో ఉండే పులులను కాపాడితే అవే అడవులను రక్షిస్తాయి, తద్వారా పచ్చదనం పెరిగితే పర్యావరణ సమతౌల్యం ఉంటుంది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ష్ట్రంలోని టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పులుల సంఖ్య పెంచే దిశగా సంరక్షణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



3లో



# పెద్దిరెడ్డే కాదు.. జగనైనా చర్యలు తప్పవ్

అమరావతి: మనదపల్లె సబ్ కలెక్టరేట్ ఘటనలో కుట్రకోణం ఉందని.. దీని వెనుక ఎంతటి వారున్నా శిక్షార్హులేనని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సమయం వస్తే పెద్దిరెడ్డి అయినా.. జగనైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గతంలో కొందరు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన భూములపై సమీక్షిస్తామని.. రూ.కోట్ల విలువ చేసే భూములను లక్షల రూపాయలకే కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. సోమవారం మంత్రి అనగాని సత్యప్రసాద్ అమరావతిలోని సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రెవెన్యూ కార్యాలయంలోనే భద్రత లేని పరిస్థితి నెలకొంది. రెవెన్యూశాఖ కార్యదర్శి మూడు రోజులపాటు మదనపల్లెలోనే ఉన్నారు. మదనపల్లె ఘటనపై అధ్యయనం చేసి సీఎంకు నివేదిక ఇచ్చారు. మదనపల్లెలో జరిగిన అన్యాయాలపై ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు ఇచ్చారు. ముగ్గురు అధికారుల్ని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చాం అన్నారు.

**క్యూఆర్ కోడ్‌తో కొత్త పాసు పుస్తకాల తయారీ!**

అసైన్డ్ భూముల సమస్యలపైనా రెవెన్యూశాఖ అధ్యయనం చేస్తుంది. ఎన్ని భూములు 22ఏ కింద ఉన్నాయి.. ఎన్ని తొలగించారనేది పరిశీలించాలి. వైకాపా హయాంలో భారీగా భూపందేరాలు చేశారు. వైకాపా హయాంలో ప్రైవేటు వ్యక్తులకు భూములు దోచిపెట్టారు. దోచిపెట్టిన భూముల్ని వెనక్కి తీసుకోవడంపై సమీక్ష జరిగింది. భూ సర్వే పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. భూసర్వే ఇబ్బందులను గ్రామసభల్లోనే పరిష్కరించుకోవాలి. జగన్ పేరిట 77లక్షల సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. ప్రచారం కోసం రూ.650 కోట్లు పెట్టి సర్వే రాళ్లు కొనుగోలు చేశారు.

# త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు

**● జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా ● పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..?**

**● రెవిన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు**


ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసువుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న వుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

**జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా :** కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారని, మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోందన్నారు. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

**రూట్ మ్యాప్ సిద్ధం..!! :** జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా, సిసిఎల్ఎ ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్దిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు :** రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెళ్లి మరీ అధ్యాయనం చేశారు. మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

**పాస్ వుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..? :** గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు. ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది. పాస్ వుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. ఇకపై క్యూఆర్ కోడ్‌తో పాటు భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా ఇప్పుడు పాస్ వుస్తకం ఇస్తాం. 22 ఏ లో చేసిన తప్పులను కప్పివుచ్చేలా మదనపల్లి ఫైళ్ల సంఘటన జరిగింది. విశాఖపట్నం, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు,



ఒంగోలులో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటారు అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

**మదన పల్లి ఫైల్స్‌పై :** మదనపల్లి సంఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలేదు. రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. 100శాతం అక్కడ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం లేదు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి అయినా జగన్మోహన్ రెడ్డి అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హచ్చరించారు.

## రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ

# 2029 కల్లా గృహాలు

**● వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యం ● కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ల నిర్మాణం ● రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి, జులై 29: రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉన్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గృహ నిర్మాణ శాఖ అధికారులతో నేడు సమీక్ష జరిగిందని, ఈ సమీక్షలో రాష్ట్రంలోని గృహ నిర్మాణ స్థితిగతులపై సుదీరంగా చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా పలు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు లక్ష్యాలను కూడా నిర్ధేశించడం జరిగిందన్నారు. రానున్న వంద రోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందన్నారు. హైదరాబాదులోని సంజీవరెడ్డి నగర్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి వర్గాలకు మరియు జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా త్వరలోనే సర్వే నిర్వహించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్దిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తి అయిన ఇళ్లకు కూడా చెల్లింపులు చేయలేదన్నారు. ఇటు వంటి బాధిత లబ్దిదారులకు వెంటనే చెల్లింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించే అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి, మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటు వంటి లేవుట్లలో కూడా మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. 2014-19 మరియు 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగిందని, పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసిందన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేశారన్నారు. 2014-19 మధ్య కాలంలో యూనిట్ ఖరీదు రెండున్నర లక్షలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు అదనంగా రూ.50 లక్షల నుండి రూ.1.00 లక్షల వరకూ లబ్దిచేకూర్చుడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో రూ.4.00 లక్షల యూనిట్ కాస్టుతో ఇళ్లను వచ్చే ఏడాది మార్చి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారిని గుర్తించి లబ్దిచేకూర్చేందుకు త్వరలోనే సర్వే కూడా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి.ఎం.ఏ.వై. పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8 లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటి కూడా తమ ప్రభుత్వం పూర్తిచేయనున్నట్లు మంత్రి తెలిపారు. పిఎంఏవై 2.0 ప్రకారం కొత్తగా లబ్దిదారులను ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం లేని చోట, సంబందిత లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా అకడమిక్ క్యాలెండర్

**● నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన ● అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసిన మంత్రి నారా లోకేష్ ● ఆగస్టులో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలకు ఆదేశం ● కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన 2024-25 అకడమిక్ క్యాలెండర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలు లేకుండా రాజకీయాలకు అతీతంగా స్కూల్ అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యాలయాలు రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఎటువంటి రాజకీయ జోక్యాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. టీచర్లు, విద్యార్థులకు ఇచ్చే శిక్షణ దీపికల్లో సైతం మంత్రి సందేశం, ఫోటోలు, పార్టీ రంగులు ఉండరాదని ఆదేశించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల పదవీకాలం జులైతో పూర్తయినందున ఆగస్టులో మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలు పూర్తిచేయాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాల మెరుగుదల పర్యవేక్షణ బాధ్యతను పేరెంట్స్ కమిటీలకు అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయ్ లెట్స్ నిర్వహణ మెరుగుపర్చాలని, ఇందుకు అవసరమైన కెమికల్స్, ఉపకరణాల కొనుగోలుకు తక్షణమే టెండర్లు పిలవాలని ఆదేశించారు. సిబిఎస్ఇ స్కూళ్ల పనితీరుపై సుదీర్ఘంగా చర్చించిన మంత్రి లోకేష్ త్వరలో తదుపరి రూట్ మ్యాప్ ప్రకటిస్తామని చెప్పారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి లోకేష్, విధివిధానాలు ఖరారు చేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అగ్నిపథ్‌పై రాహుల్ వర్సెస్ రాజ్‌నాథ్

**● పరిహారం ఇస్తామని ఇన్సూరెన్స్ సొమ్ము ఇచ్చారు ● కేంద్రం ఆధునిక చక్రవ్యూహం నిర్మించింది : రాహుల్ ● రాహుల్ తప్పుదోవ పట్టిస్తున్నారన్న రాజ్‌నాథ్ ● పార్లమెంటులో ప్రకటనకు రెడీ అన్న రక్షణ మంత్రి**

న్యూఢిల్లీ: అగ్నివీర్ 'చక్రాయుధం' లో యువత చిక్కుకున్నారని, అగ్నివీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింవులు జరపలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

"జాతీయ భద్రత అంశా చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు అదేశిస్తే అప్పుడు అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూకశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్‌సూరెన్స్ ఇచ్చారనే కానీ, ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు.

**బీజేపీ 'చక్రాయుధం' :** దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు చిక్కుకున్నారని అన్నారు. పద్మవ్యూహం కమలాకారంలో ఉంటుందన్నారు. కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, రైతులు భయపడుతున్నారని, అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోదీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ..." మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను" అని అన్నారు.

ఇన్సూరెన్స్ మాత్రమే..



ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్‌లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అంశాన్ని రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అమరులైన అగ్నివీరుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని రక్షణశాఖ మంత్రి చెప్పారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం పరిహారం ఇవ్వడం లేదని, అది కేవలం ఇన్సూరెన్స్ మాత్రమేనని స్పష్టం చేశారు.

# జనసేన సభ్యత్వ నమోదు గడువు పెంపు

అమరావతి: జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు గడువును పొడిగించినట్లు పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. మరో వారం రోజులపాటు సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గత ఏడాది కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేసినట్లు ప్రకటించారు. సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.


సాంకేతిక సమస్యలు : ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత పది రోజులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. ఏపీలో 175 నియోజకవర్గాలతోపాటు తెలంగాణలో ఎంతో ఉత్సాహంగా సాగుతున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల నుంచి సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. సభ్యత్వ నమోదు సమయంలో కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని వివరించారు.

పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ..

తీవ్ర వర్షాలు ఇబ్బంది పెట్టినట్లు, సభ్యత్వ నమోదు సమయం మరికొన్ని రోజులు పెంచాలని విజ్ఞప్తులు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సభ్యత్వ నమోదు గడువును మరో వారం రోజుల పాటు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ఉద్ఘాటించారు. ఇప్పటి వరకు దాదావు 10 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని వెల్లడించారు. గత ఏడాది కంటే ఎక్కువగా, రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# మను బాకర్‌ను అథ్లెట్లు స్ఫూర్తిగా తీసుకోవాలి

**● నేతల అభినందనలు ● ఒలింపిక్స్ విజేత మను బాకర్‌కు జేజేలు ● అభినందలు తెలిపిన చంద్రబాబు, పవన్**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పారిస్ ఒలింపిక్స్లో చరిత్ర స్పష్టించిన మను బాకర్కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. చరిత్ర స్పష్టించి పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయ మహిళగా అవతరించినందుకు శుభాకాంక్షలు చెప్పారు. ఆమె కాంస్య గెలిచి పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశానికి మొదటి పతకాన్ని అందించారని సీఎం చంద్రబాబు అన్నారు. పారిస్ ఒలంపిక్స్లో దేశానికి తొలి పతకం అందించిన యువ షూటర్ మను బాకర్కి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. 10 మీటర్ల ఎయిర్ ఫిస్టల్ విభాగంలో కాంస్యం సాధించారని కొనియాడారు. షూటింగ్ విభాగంలో పతకం సాధించిన తొలి భారత మహిళా షూటర్ కావటం సంతోషదాయకం అని అన్నారు. ఒలంపిక్స్లో మన క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించేందుకు ఇది నాంది అని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఒలింపిక్స్‌లో దేశానికి తొలి పతకం అందించిన మను బాకర్కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలియజేశారు. పది మీటర్ల ఎయిల్ పిస్టల్ విభాగంలో మనుబాకర్ కాంస్యం సాధించారని కొనియాడారు. షూటింగ్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా రికార్డు సృష్టించాని అన్నారు. మనుబాకర్ స్ఫూర్తితో భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు సాధించాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం సాధించి చరిత్ర సృష్టించిన మను బాకర్కు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలిపారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో కాంస్య పతకం సాధించి అసాధారణ నైపుణ్యం, అంకితభావం ప్రదర్శించారని రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ విజయం మన అథ్లెట్లు స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని పతకాలు సాధించేందుకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. మీరు విజయాలను కొనసాగిస్తూ, మరిన్ని పతకాల సాధించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ పతకం మను బాకర్ వ్యక్తిగత నైపుణ్యానికి గుర్తింవు మాత్రమే కాదని, మీ ప్రయాణమంతా మీకు అండగా నిలిచిన మీ కోచ్‌లు, సహాయక సిబ్బంది, కుటుంబ సభ్యుల సమిష్టి కృషికి ప్రతిబింబమని మంత్రి అభిప్రాయపడ్డారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం సాధించి చరిత్ర సృష్టించిన మను బాకర్కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలిపారు. పది మీటర్ల ఎయిల్ పిస్టల్ విభాగంలో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారని జగన్ తెలిపారు. యావత్ భారతదేశాన్ని గర్వించేలా చేశారని సామాజిక మాధ్యమం 'ఎక్స్' తెలిపారు.

# వైసీపీ, షర్మిల మధ్య ట్వీట్ల వార్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి :ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వైసీపీ మధ్య ట్వీట్ల వార్ కొన సాగుతోంది. అసెంబ్లీకి వెళ్లనప్పుడు వైఎస్ జగన్ కు ఎమ్మెల్యే పదవి ఎందుకని షర్మిల ప్రశ్నించారు. షర్మిల చంద్రబాబు ఏజెంట్ అంటూ వైసీపీ కౌంటర్ ఇచ్చింది. దీనిపై మళ్లీ స్పందించిన షర్మిల ట్విట్టర్ వేదికగా వైసీపీ ఫైర్ అయ్యారు. మాజీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయండి అంటే మీకు నేను చంద్రబాబుకు కొమ్ము కాసినట్లు ఉందా? అని షర్మిల ప్రశ్నించారు. అయితే మీ మూర్ఖత్వాన్ని మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలంటూ వైసీపీపై ఘాటుగా స్పందించారు. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందంటూ సెటైర్లు వేశారు. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనపడబడుతున్నాడంటూ ఎద్దేవా చేశారు.

**ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేదా? :** సోషల్ మీడియాలో నన్ను కించపర్చేంత ద్వేషం మీకు ఉంది. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు. కాబట్టే తప్పు అన్నాం. చట్ట సభను గౌరవించకపోవడం తప్పు. కాబట్టే రాజీనామా చేయమన్నాం. వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే నేనే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది నేనే. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈరోజు వైఎస్సార్ కి ఇంత అవమానం జరిగి ఉండేది కాదు. అసలు వైసీపీలో వైఎస్సార్, విజయమ్మను అవమానించినవారే కదా పెద్దవాళ్లు – వైఎస్ షర్మిల

**వైసీపీ నుంచి వైఎస్ఆర్ ను ఎప్పుడో వెళ్లగొట్టారు :** ఎప్పుడో వెళ్లగొట్టారు కదా.. ఇప్పుడు ఉన్నది కేవలం –వైవీ సుబ్బారెడ్డి, – సాయిరెడ్డి, – రామకృష్ణారెడ్డి మాత్రమే ఉన్నారు. వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడటం మీకు చేత కాదులే.. మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీరు మాట్లాడుతున్న పక్క రాష్ట్రం తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసినందుకు గర్వపడుతున్నాం. మరి మీరు రైతులను నిలువునా మోసం చేసింది నిజం కాదా ? 3 వేల కోట్లతో ప్రతి ఏడాది ధరల స్థిరీకరణ నిధి అన్నారు. 4 వేల కోట్లతో ప్రతి ఏడాది పంట నష్ట పరిహారం అన్నారు. ఇక వైఎస్సార్ జలయజ్ఞం పథకానికి తూట్లు పొడిచారు. మద్యపాన నిషేధం అని దగా చేశారు. మీ కంటే మోసగాళ్లు.. విశ్వసనీయత కోల్పోయిన వాళ్లు ఉంటారా..? మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువుణువునా పిరికితనం పెట్టుకున్న బీజేపీతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను, వైఎస్సార్ వ్యతిరేకించిన బీజేపీకి, తాకట్టుపెట్టారు అని షర్మిల ఘాటుగా స్పందించారు.

**షర్మిలకు వైసీపీ కౌంటర్ :** షర్మిల వ్యాఖ్యలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికీ, ప్రజల తరవున ప్రతి క్షణం ఆలోచించి వారికోసం పనిచేసేవారికీ మధ్య తేడా ఉంటుందని వైసీపీ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్ లో ట్వీట్ చేసింది. షర్మిల మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప, ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉండి, మరో ప్రతిపక్షాన్ని తిడుతున్నారంటే మీ అజెండా చంద్రబాబుకు మద్దతు పలకడం, జగన్ తిట్టడం అని స్పష్టమవుతుందంది. వైయస్ఆర్ విగ్రహాలను కాల్చేస్తుంటే.. ఎప్పుడైనా నోరు విప్పారా? రాష్ట్రంలో టీడీపీ హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసాలు చేస్తుంటే కనీసం ఒక్క మాటైనా మాట్లాడారా? అని ప్రశ్నించింది. పావురాల గుట్టలో పావురమైపోయాడని వైయస్ఆర్ మరణాన్ని అవహేళనచేసిన వారితో షర్మిల కలిసి నడవడంలేదా? తెలంగాణలో వుట్టా.. తెలంగాణలోనే ఉంటా అంటూ మాటలు చెప్పి.. అక్కడ నుంచి పారిపోయి ఇక్కడకు రాలేదా? అని ఎద్దేవా చేసింది.

సూర్య
సంపాదకీయం
విజయవాడ
మంగళవారం
30 జూలై 2024

editpage@suryaa.com

విశ్వం లో శాంతి కుదరడం లేదు. దేశాల మధ్య అశాంతియే పుట్టుకోస్తోంది. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తలు మొదలైనాయి. ఇప్పుడు ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య ఘర్షణాలు ప్రారంభ మైయినాయి. ఇక్కడ లెబనాన్ గురించి తెలుసు కుందాం. లెబనాన్ పశ్చి మ ఆసియాలో ఉంది. 1941 లో స్వాతంత్ర్యం పొందింది. రాజధాని బీరుట్. భాష అరబిక్. మతం క్రైస్తవం, ఇస్లాం. ఇది ముఖ్యంగా వ్యవసాయక దేశం. కూరగాయలు, వస్త్రాలు, పండ్లు ప్రధాన ఎగుమతులు. ఇక దిగుమతులలో యంత్ర సామాగ్రి, లోహాలు ప్రధానమైనవి. లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య గత తొమ్మిది నెలలుగా దాడులు జరుగుతున్నాయని ఇజ్రాయెల్ వాసుల ఆరోపణ.

## కొత్త యుద్ధం మొదలయింది

తాజాగా ఇజ్రాయెల్ లోని గోలన్ హైట్స్ లో పుట్ బాల్ ఆడుతున్న చిన్నారులపై లెబనాన్ దాడి చేసిందని ఆ దాడిలో చిన్నారులు, యువకులు మరణించారని దీనికి ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ ఆగ్రహం వెలిబుచ్చింది. ఆ దాడిలో మాకు సంబధం లేదని లెబనాన్ ప్రకటించినా ఇజ్రాయెల్ వినలేదు. ఇది లెబనాన్ లోని హెజ్ బొల్లా పనే అని దానికి తగిన మూల్యం లెబనాన్ కు చెల్లిస్తామని ఇజ్రాయెల్ ఊగిపోయింది. దానికి ప్రతీకారంగానే లెబనాన్ లోని పలు ప్రాంతాలైన బక్కా వ్యాలీ, కఫార్ కిలా స్టావరాలను ధ్వంసం చేసింది. ఆయా ప్రాంతాలలో ఉన్న హెజ్ బొల్లా స్టావరాలు కూడ ధ్వంసం గావించింది.
ఇది ఇలా ఉండగా లెబనాన్ పై ఇజ్రాయెల్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ హెచ్చరించింది.లెబనాన్ పై ఇజ్రాయెల్ కన్నెత్తి చూడరాదని గట్టి హెచ్చరిక చేసింది. గోలన్ హైట్స్ రాకెట్ దాడిలో లెబనాన్ ప్రమేయం లేదని ఇరాన్ వాదన. దీని వలన విశ్వంలో అభద్రత, అస్థిరత్వం, అభివృద్ధి కుంటు పడుతుందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి నాసర్ కనానీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనాని మాట్లాడుతూ ఇజ్రాయెల్ నిజానిజాలు తెలుసుకోవాలని, పిచ్చి పనులు చేయకుండా సఖ్యత కోసం కృషి చేయాలని ఉద్భోధించింది. కాని ఇజ్రాయెల్ వాసులు మాత్రం చిన్నారుల మరణం జీ ర్ణించు కోలేక పోతున్నారు. చిన్నారుల మరణం అక్కడి వారిని క దిలించింది. ఏ నేరం చేశారాని వీళ్ళను పొట్టన బెట్టుకున్నారు. వీరి మరణానికి ప్రతీ కారం కావలసిందే అని ఇజ్రాయెల్ ప్రజల ఏడుపుతో అక్కడి వారిని తీవ్ర భాదలకు గురిచేసింది. చనిపోయిన పిల్లల కుటుంబ సభ్యులను పరా మర్శించ డానికి వచ్చిన మంత్రులను అక్కడి వారు తీవ్రంగా ప్రతిఘటించారు. వారి కోపానికి మంత్రులు తట్టుకోలేక పోయారు. పలు విధాలుగా విమర్శలు చేస్తుంటే మిన్నకుండి పోయారు. లెబ నాన్, ఇజ్రాయెల్ మధ్య అక్టోబర్ 8 నుంచి తీవ్ర ఘర్షణలు మొద లయినాయి అని వాటి నివారణకు చర్యలు ఏవని ప్రజలు గగ్గోలు పెట్టారు. ఇవన్నీ చూసి ఇజ్రాయెల్ స్పందించింది. లెబనాన్ తొ పూర్తి స్థాయిలో యుద్ధం చేస్తామని ప్రకటించింది.మరి లెబనాన్ లోని హెజ్ బొల్లా ప్రయోగించిన రాకెట్లు ఏ లక్ష్యంతో ఎవరి వైపు దాడి చేయాలి అనుకున్నారో తెలియడం లేదు. అవి పొరపాటుగా ఇజ్రాయెల్ లోని చిన్నారులపై పడ్డాయో కూడ లెబనాన్ చెప్పడం లేదు. ఇది తమ అస్థిర తకు గురి చేయడమేనని ఇజ్రాయెల్ పేర్కొంది. ఇక ఇజ్రాయెల్ ఉట్టిగా ఉండదు. లెబ నాన్ కు గట్టి బుద్ధి చెప్పాలనే తలంపుతోనే ఉంది. ఒక వైపు మా ప్రమేయం లేదు అని లెబనాన్ ప్రకటిస్తున్న ఇజ్రాయెల్ వేరవడం లేదు. లెబనాన్ అంతు చూస్తాం, తగిన మూల్యం చెల్లి స్తాం అని ప్రతిన బూనింది. ఇజ్రాయెల్ ఆగ్రహం చూసే ఇరాన్ స్పందించింది.ఒక వైపు హమాస్ పై దాడి మరోవైపు లెబ నాన్ పై, ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని మేము చూస్తూ ఉపేక్షించం అని ఇరాన్, ఇజ్రాయెల్ కి హెచ్చరిక చేసింది. గోలన్ హైట్స్ మీద మేము దాడి చేయలేదని హెజ్ బొల్లా చెబుతున్న ఇజ్రాయెల్ నమ్మడం లేదు. ఒక వైపు ఇరాన్ – లెబ నాన్ పక్షం వైపు మొగ్గు చూపుతోంది. మరి ఇజ్రాయెల్ ఏమి చేయబోతుందో చూడాలి. ఇజ్రాయెల్ కనుక లెబ నాన్ పై దాడి చేస్తే, ఇరాన్ ప్రతీకార చర్యలు ఉంటాయి. విశ్వం మరో యుద్ధం చూడబోతుందా అనే సంకేతాలు వస్తున్నాయి ఈ దేశాలు ప్రతీకార చర్యలకు దిగుతున్నాయి కాని పౌరుల సంక్షేమం చూడటం లేదు.కనుక ఇజ్రాయెల్, లెబ నాన్, ఇరాన్ సంయమనం పాటించి, చర్చ ల ద్వారా సమస్య పరిష్కరించు కుంటాయని కోరుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# 'అమ్మో ఒకటో తారీకు'!

● అర్థంకాని విధంగా ఆగస్ట్ లో ఆర్థిక పరిస్థితి ● ప్రభుత్వ పెద్దలకు సరికొత్త టెన్షన్ స్టార్ట్ ● "సూపర్ సిక్స్" పథకాలు అమలు పై అయోమయం ● ఇప్పటికే "తల్లికి వందనం" పథకాన్ని వచ్చే ఏడాదికి పోస్ట్ పోన్




బి.వి. రమణ
9440740015

సూపర్ సిక్స్ అంటూ డీబీటీ పద్దతి ద్వారా ప్రజలకు ఉచితంగా సాయం అందించే పథకాలను టీడీపీ ప్రభుత్వం అమలు చేసేందుకు హామీలిచ్చింది. అయితే ఈ సూపర్ సిక్స్ పథకాలు నేటికీ అమల్లోకి రాలేదు. గత ప్రభుత్వం ఇలాంటి ఉచిత నగదు పంపిణీ పథకాలతో రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పథకాన్ని కూడా చేపట్ట లేక పోయింది. అలాంటి హామీలే ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఉచిత నగదు పంపిణీ పథకాలను ఎలా అమలు చేస్తుందనేది ప్రజల్లో చర్చకు దారి తీసింది. సక్సెస్ఫుల్గా పరిపాలన చేశారనిపించుకోవాలంటే ప్రజలకు నిత్యం అందుబాటులో పని ఉండాలి. సుఖ శాంతులతో జీవించాలి. అప్పుడే పాలనలో నాయకుడు సక్సెస్ అయినట్లుగా చెప్పొచ్చని రాజనీతిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.అయితే ప్రస్తుతం ఏపీ ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగా లేదని.. "సూపర్ సిక్స్" పథకాలు అమలు విషయంలో ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయని.. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఇప్పటికే చంద్రబాబు అసెంబ్లీ సాక్షిగా ఏపీ ప్రజానికానికి అప్పీల్ చేశారు! ఇప్పటికే "తల్లికి వందనం" పథకాన్ని వచ్చే ఏడాదికి పోస్ట్ పోన్ అయ్యింది! మరోపక్క, ప్రభుత్వానికి 'అమ్మో ఒకటో తారీకు' అనే పరిస్థితి అని అంటున్నారు! వాస్తవానికి గతంలో జగన్ హయాంలో.. సామాజిక భద్రతా పెన్షన్లు మాత్రం ఒకటో తేదీనే అందించేవారు కానీ... ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మాత్రం ఆలస్యంగా ఇచ్చేవారు. దీంతో... ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. ఎన్నికల్లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపించిందని అంటారు. అయితే... కూటమి సర్కార్ కి కూడా ఈ సమస్య తప్పేలా లేదనే చర్చ మొదలైంది! జగన్ హయాంలో పెన్షన్ రూ.3000 గా ఉంది.
అంతకు మించి ఇప్పట్లో పెంచడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించదని జగన్ చెప్పుకొచ్చారు. చంద్రబాబు మాత్రం కూటమి అధికారంలోకి వస్తే రూ.4000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. దానికి తోడు మూడు నెలల ఏరియర్స్ కూడా కలిపి జూలై 1న రూ.7000 చొప్పున ఇచ్చారు. దానికి సుమారు. ఏడు నుంచి తొమ్మిది వేల కోట్లు అప్పు చేశారని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సుమారు రూ. 86వేల కోట్లు వరకు జీత భత్యాల కింద ఖర్చు చేయాల్సి ఉంది. ఇందులో పెన్షనర్లు కూడా ఉన్నారు. గత ప్రభుత్వం డీబీడీ పద్దతి ద్వారా సుమారు రూ. 60వేల కోట్లు ఖర్చు చేసేందుకు అంచనా వేసింది. అయితే చివరకు ఖర్చు చేసింది రూ. 25వేల కోట్లు మాత్రమే. దీని కోసం ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టు పెట్టారు. ప్రభుత్వానికి వస్తున్న రాబడిలో పన్నుల రూపేణ కేంద్రం వసూలు చేసిన జీఎస్టీ నుంచి సుమారు రూ. 80వేల కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి లెక్కలు చెబుతున్నాయి. ఇవే కాకుండా స్థానిక సంస్థల ద్వారా మిగిలిన పన్నులను వసూలు చేస్తుంది. అయినా ఉచిత పథకాలు అమలు చేయడం తలకు మించిన భారంగానే తయారైంది.ఈ నేపథ్యంలో... మరో మూడు నాలుగు రోజుల్లో ఆగస్ట్ 1వ తేదీ రానుంది. ఈ సమయంలో కూడా సాధారణ పెన్షన్ రూ.4 ఏలు, దివ్యాంగ పెన్షన్ రూ.6 వేలు, ఇతర వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. దీంతో... వీటికే సుమారు నాలుగు వేల కోట్లు అవుతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో... అదే రోజు ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు కూడా ఇవ్వాల్సిన పరిస్థితి. అయితే... ప్రస్తుతం ఖజానాలో ఉన్న నిధులు సామాజిక పెన్షన్లకు మాత్రమే సరిపోతాయని.. ఉద్యోగుల జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లకు సొమ్ము లేదని అంటున్నారు. అయితే... మంగళవారం (జూలై 30)న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే వేలంలో పాల్గొని సెక్యూరిటీ డిపాజిట్ల రూపంలో ఓ నాలుగు వేల కోట్లు సమీకరించేందుకు కూటమి సర్కార్ ప్రయత్నాలు చేస్తోందని తెలుస్తోంది. ఆ నిధులు కూడా వస్తే ఆగస్టు నెలలో కూడా సామాజిక భద్రతా పెన్షన్లతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఒకేసారి అందించే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అలాకాని పక్షంలో జగన్ సర్కార్ మాదిరిగానే ముందుగా సామాజిక పెన్షన్స్ ఇచ్చేసి, తర్వాత జీతాలు, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ. 2.50లక్షల కోట్లు. అయితే ఎన్నికలకు ముందు 2024%-%25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో రూ. 2.86లక్షల కోట్లుగా చూపించారు. 2023%-%24 సాధారణ బడ్జెట్ 2.28లక్షల కోట్లు మాత్రమే ఉంది. కేవలం ఎన్నికల ముందు ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఇంత భారీగా పెంచాల్సి వచ్చిందో ఎవరికి అర్థం కాని పరిస్థితి కూడా నెలకొంది. నాలుగు నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. జూలై ఆఖరుతో ఈ బడ్జెట్ కాలపరిమితి ముగుస్తుంది. సహజంగా ఏ ప్రభుత్వమైన బడ్జెట్ను ప్రవేశ పెట్టేటప్పుడు రాబడులు, ఖర్చులను దృష్టిలో పెట్టుకుంటుంది. రాబడులు ఆంధ్రప్రదేశ్లో రూ. 1.75లక్షల కోట్లకు మించడం లేదని, ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఆర్థిక శాఖ అధికారులు కూడా ఇదే విషయాన్ని ధృవీకరిస్తున్నారు. అయినా భారీ బడ్జెట్ను ప్రవేశ పెట్టడం ద్వారా భారీ స్థాయిలో అప్పులు కూడా చేయొచ్చని పాలకులు స్పష్టం చేస్తున్నారు. అప్పులను కూడా రాబడుల రూపంలో చూపించి ఖర్చు చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పాలకులకే చెల్లింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ఒక్కో వ్యక్తిపై రూ. 2లక్షలకు పైగా అప్పుల భారం ఉంది. ఆలోచించే వారు ఇదేమి పాలన అంటూ బాధను వ్యక్తం చేయడం తప్ప ఎవరికి ఏమీ చెప్పలేక పోతున్నారు. ఆ గోల మాకెందుకనుకునే వాళు రాష్ట్ర ప్రభుత్వ ఖజానా విషయంపై అసలు మాట్లేందుకు కూడా ఇష్టపడటం లేదు.
ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అనుకున్న మేర అమలు కావాలంటే సంపద పెరగాలి. సంపద పెరగాలంటే నీటి పారుదల రంగం, వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగంపై ఎక్కువగా ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఆదాయ పెరుగుదల పథకాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. నిరుద్యోగులకు అలాంటి పథకాలను ప్రవేశపెట్టి ఆదాయాన్ని పెంపుదల అయ్యే విధంగా చూడాలి. అప్పుడే సూపర్ సిక్స్ పథకాలకు కాస్త వెసులు బాటు వస్తుంది. ఇవి జరగాలంటే దీర్ఘకాలిక ప్రణాళిక ఉండాలి. ఒక్క రోజులో సంపదను పెంచడం ఏ ఒక్కరికి సాధ్యం కాదు. అమరావతిని నిర్మించడం ద్వారా సంపద పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నా.. అది కూడా కనీసం 10 ఏళ్ల ప్రణాళిక. ఈ పదేళ్లల్లో రకరకాల సంస్థలను రప్పించి వాటి ద్వారా ఇన్కం జనరేషన్ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంటుంది. ఇవన్నీ లేకుండా ముందు చూపు ఆలోచనలు చేయకుండా సూపర్ సిక్స్ పథకాలను ఎలా అమలు చేస్తారనే చర్చ రాష్ట్రంతో పాటు దేశంలోను జరుగుతుండటం విశేషం. ఉచిత పథకాలు అమలు చేసేటప్పుడు కొన్ని నిబంధనలు పెట్టాల్సిందనని, వాటి వల్ల లబ్ధిదారుల ఎంపికలో ఫిల్టర్ అవుతుందని, దీంతో ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. గ్రాంట్ రూపంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద కేంద్ర ప్రభుత్వం కూడా కొంత మేరకు నిధులు ఇస్తుందని, అయినా పథకాల అమలుకు నిధులు తక్కువైతే అప్పులు తెస్తారని కొందరు అభిప్రాయపడ్డారు. ఏదో ఒక విధంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తారని ఆ పార్టీ నేతలు చెపుతున్న మాట.
మరి ఏమి జరగనుందనేది వేచి చూడాలి!!

# 'పార్లమెంట్'లో ప్రాంతీయ పార్టీని ఆదరించక తప్పు చేశామా!?

● ఏపీ , బీహార్లకు కలసి వచ్చిన ఎన్డీఏ కూటమి ● భారీగా నిధులందుకుంటున్న రాష్ట్రాలు ● ప్రత్యేక హెూదా కోసం నితీష్ కుమార్ డిమాండ్లు ● ప్రసన్నం చేసుకునేందుకు మోడీ సర్కారు యత్నాలు ● మిగిలిన రాష్ట్రాల పరిస్తితేంటంటూ విపక్షాల విమర్శలు ● పదేళ్లు ఆదుకోనప్పుడు ఎక్కడున్నారన్న టిడిపి



-ఫిరోజ్ ఖాన్,
9640466464

కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు చేసింది. దశాబ్దం తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఈ రెండు రాష్ట్రాలకు కలిసివచ్చింది. ఈ సారి బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో మిత్రపక్షాల మద్దతు అనివార్యమైంది. ఇందులోనూ బిహార్ నుంచి 17 సీట్లు (జేడీయూ 12, లోక్ జనశక్తి 5), ఆంధ్రప్రదేశ్ నుంచి 18 (టీడీపీ 16, జనసేన 2) సీట్లు కీలకంగా మారాయి. అయితే ఆ రెండు రాష్ట్రాలు ప్రత్యేక హెూదా కోసం డిమాండ్ చేసినా.. వాటిని సున్నితంగా తిరస్కరించిన కేంద్రం.. బడ్జెట్ లో మాత్రం నిధుల వర్షం కురిపించింది. ఏపీలో అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల సాయంతోపాటు పోలవరం నిర్మాణానికి సాయం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని వెల్లడించింది. బిహార్ లో రోడ్ల అభివృద్ధికి రూ.26 వేల కోట్ల సాయంతో పాటుగా ఎయిర్ పోర్టులు, మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతామని పేర్కొన్నది. ఇదే సమయంలో తెలంగాణకు 'గాడిద గుడ్డు' మాత్రమే వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీలకు పూర్తిస్థాయిలో మద్దతిచ్చి, ప్రాంతీయ పార్టీని పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమైందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.
**నిరసనలు తెలిపినా..** ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అధికారంలోకి రాగా, కేంద్రంలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్నది. అయితే రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టాన్ని బీజేపీ నేతృత్వంలోని కేంద్రం పట్టించుకోలేదు. ఫుల్ మెజార్టీ ఉండడం, ఏ పార్టీ మద్దతు అవసరం లేకపోవడంతో ఎవరి డిమాండ్లను నెరవేర్చలేదు. అయితే విభజన చట్టంలోని అంశాలతోపాటు వివిధ డిమాండ్లను సాధించేందుకు మొదటి ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగానే వ్యవహరించింది. అయినా వివక్ష చూపిస్తుండడంతో మరో ఐదేళ్లు ఓపెన్ గానే నిరసన తెలిపింది. అనేక సమావేశాలను బహిష్కరించింది. అయితే రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో మూడో సారి కూడా మోడీ నేతృత్వంలోని బీజేపీనే అధికారాన్ని చేజిక్కించుకున్నది. దీంతో నిధులు సాధించుకునేందుకు కాంగ్రెస్ సీఎం అయిన రేవంత్ రెడ్డి మోడీని పెద్దన్న అని పిలిచారు. ఢిల్లీ వెళ్లి ప్రధానితోపాటు కేంద్ర మంత్రులను కలిసి వినతులను అందజేశారు. రాష్ట్ర సమస్యలను వారికి అర్థం చేయించారు. అయినా తెలంగాణకు మొండిచేయే లభించింది. దీంతో నీతి ఆయోగ్ మీటింగ్ ను బహిష్కరించి తెలంగాణ ప్రభుత్వం నిరసన తెలిపింది.
**అనేక డిమాండ్లు ఉన్నా..** దశాబ్ద కాలంగా తెలంగాణకు చెందిన అనేక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రస్తుత బడ్జెట్ లోనూ సరైన కేటాయింపులు లేకపోవడంతో.. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచే తెలంగాణపై బీజేపీ వివక్ష చూపిస్తున్నదనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో నెలకొంటున్నది. అనేక జిల్లాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించినప్పటికీ.. తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని ఈ సారి కూడా పట్టించుకోలేదు. విభజన చట్టంలోని హామీలైన బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీల గురించి అతీగతీ లేదు. రైల్ కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలు ఇప్పటివరకు పెండింగ్లోనే ఉన్నాయి. ఐటీఐఆర్ ప్రాజెక్టు, పారిశ్రామిక కారిడార్పై స్పందన లేదు. గిరిజన యూనివర్సిటీకి సరిపడా నిధులు కేటాయించలేదు. మూసీ నది ఆధునికీకరణ ప్రాజెక్టుకు నిధులు అందించాలని స్వయంగా సీఎం కోరినా బడ్జెట్ లో పట్టించుకోలేదు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన ఒక్కటి కూడా లేకపోవడంతో రాష్ట్ర ప్రజలు నైరాశ్యంతో ఉన్నారు. మరోవైపు కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులను కేటాయించాల్సి ఉంటుంది. కానీ, తెలంగాణకు దాని ప్రకారం నిధులు రావడం లేదని ప్రభుత్వం చెబుతున్నది. 2023-24 బడ్జెట్లో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) కింద రూ.4.60 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయగా, తెలంగాణకు 1.4% అంటే రూ.6577 కోట్లు మాత్రమే వచ్చాయని రాష్ట్ర ఆర్థిక శాఖ తెలిపింది. లెక్క ప్రకారం 3% అంటే దాదాపు రూ.14 వేల కోట్లు రావాలని చెప్పారు. ప్రతి ఆర్థిక సంవత్సరం నిధులు ఇవ్వడంలో ఇలాంటి అన్యాయమే జరుగుతున్నదని నిపుణులు పేర్కొంటున్నారు.జాతీయ పార్టీలను ఆదరించినా కలగని లాభం2014, 2019 పార్లమెంట్ ఎన్నికలకు భిన్నంగా తెలంగాణ ప్రజలు ఈ సారి జాతీయ పార్టీలను పూర్తిస్థాయిలో ఆదరించినా ఎలాంటి లాభం లేకుండాపోయింది. 2014లో ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ 11 స్థానాల్లో విజయం సాధించగా, కాంగ్రెస్ 2, బీజేపీ ఒక స్థానంలో మాత్రమే విజయం సాధించాయి. అదే 2019లో బీఆర్ఎస్ 9, బీజేపీ 4, కాంగ్రెస్ మూడు స్థానాల్లో గెలుపొందాయి. అయితే రెండు సార్లు కూడా కేంద్రంలో బీజేపీకి ఫుల్ మెజార్టీ ఉండడంతో ప్రాంతీయ పార్టీల మద్దతు అవసరం లేకుండాపోయింది. దీంతో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిచినా... బీఆర్ఎస్ కేంద్రంపై అనుకున్నంత ఒత్తిడి తేలేకపోయింది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం తెలంగాణ ప్రజలు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లను సమానంగా ఆదరించారు. రెండు పార్టీలకు చెరో 8 స్థానాల్లో గెలిపించారు. ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ను పట్టించుకోలేదు. ఇదే సమయంలో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. మిత్రపక్షాలు, ప్రాంతీయ పార్టీల మద్దతు అనివార్యమైంది. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. నిధులు తేవడంలో విఫలమయ్యారని స్పష్టంగా అర్థమవుతున్నది. ఎనిమిది సీట్లు ఇచ్చి కాంగ్రెస్ విపక్ష హెూదాకు అండగా నిలిచినా.. తెలంగాణకు నిధులు ఇప్పించడానికి ఒత్తిడి తేవడంలో కాంగ్రెస్ కూడా ఫెయిల్ అయినట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో గతంలోలాగా బీఆర్ఎస్ కనీసం పది సీట్లు గెలిచి ఉంటే.. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా మద్దతు అనివార్యంగా మారి.. డిమాండ్లను నెరవేర్చడంలో కొంత మేరకైనా సక్సెస్ అయ్యే అవకాశముండేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# డోలాయమానంలో వాలంటీర్ వ్యవస్థ

టి.వి. రమణమూర్తి
9441567516

ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ వ్యవస్థ డోలాయమానంలో ఊగిసలాడుతోంది. వైసీపీ ప్రభుత్వంలో అంతా తామై చక్రం తిప్పిన వాలంటీర్లు ప్రస్తుతం ఉన్నారా? లేరా? అనే చర్చ సాగుతోంది. మూడు నెలలుగా విధులకు దూరంగా ఉన్న వలంటీర్లను మళ్లీ వినియోగించుకుంటారా? అందరికీ ఉద్వాసన చెప్పి కొత్తవారిని నియమిస్తారా? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఉన్నవారిని కొనసాగించి, రాజీనామా చేసిన వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారా? అసలు వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనేది సర్వత్రా ఆసక్తి సృష్టిస్తోంది. త్వరలో వలంటీర్ల వ్యవస్థపై నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి వీరాంజనేయస్వామి ప్రకటన వలంటీర్లలో కొత్త ఆశలు రేపుతోంది? వలంటీర్లపై ప్రభుత్వం తీసుకోబోతోన్న నిర్ణయమేంటి? అనేది చర్చకు దారి తీస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పంపిణీకి వలంటీర్లను నియమించారు. నెలకు 5 వేల రూపాయల గౌరవ వేతనం అందుకునే వలంటీర్లలో ఎక్కువ మంది వైసీపీ కార్యకర్తలే ఉన్నారని గతంలో టీడీపీ ఆరోపించింది. ఎన్నికల సమయంలో వారిని విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్ను కోరింది.టీడీపీ వినతి మేరకు ఎన్నికల కమిషన్ వలంటీర్లను ఎన్నికల విధులతో సహా సంక్షేమ పథకాల పంపిణీకి దూరంగా ఉంచింది. అయితే ఎన్నికలు జరిగి రెండు నెలలు పూర్తయినా వలంటీర్లకు ఎలాంటి విధులను ప్రభుత్వం అప్పగించలేదు. ఈ నేపథ్యంలో వలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందా? అనే సందేహాలు మొదలయ్యాయి. ఐతే తాజాగా మంత్రి చేసిన ప్రకటనతో మళ్లీ వలంటీర్లలో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నికల ముందు రెండు నెలలు%ౌ% ఎన్నికల తర్వాత రెండు నెలలు%ౌ% వలంటీర్లకు ఎలాంటి విధులు అప్పగించలేదు. అలా అని వారికి వేతనాలు కూడా ఇవ్వలేదు. చివరగా మే నెల వేతనం అందుకున్న వలంటీర్లు జూన్, జూలై నెలల్లో ఒక్కపైసా కూడా వేతనంగా పొందలేదు. ఇక ఆగస్టులో వారికి వేతనాలు ఇస్తారో? లేదో? తెలియని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాష్ట్రంలో లక్షా, 67 వేల మంది వలంటీర్లు ఉన్నట్లు అంచనా.. మొత్తం రెండు లక్షల 65 వేల మంది వలంటీర్లకు లక్ష మందికిపైగా ఎన్నికలకు ముందు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను వలంటీర్లు ప్రభావితం చేస్తారనే ఆలోచనతో ఇటు వైసీపీ, అటు టీడీపీ కూడా వలంటీర్లను మచ్చిక చేసుకునేలా ప్రయత్నాలు చేశాయి. వలంటీర్లను ఎన్నికలకు విధులకు దూరం చేయడంతో రాజీనామా చేయాలని, రాజీనామా చేసిన వారికి తాము వేతనాలిస్తామంటూ వైసీపీ నేతలు హామీ ఇచ్చారు. వీరి మాటలు విని కొందరు రాజీనామా చేయగా, తాము అధికారంలోకి వస్తే పది వేల రూపాయల వేతనం చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఎన్నికల తర్వాత వలంటీర్ల వ్యవస్థపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. ఎప్పటిలాగే రోజూ గ్రామ, వార్డు సచివాలయాలకు వస్తున్న వలంటీర్లు కాలక్షేపం చేస్తూ వెళ్లిపోతున్నారు. తాము విధుల్లో ఉన్నట్లా? లేదా? అన్నది వారికే క్లారిటీ లేదు. అధికారులు కూడా ఎలాంటి పనిచెప్పడం లేదు. దీంతో రెండు నెలలుగా వలంటీర్ల వ్యవస్థపై సస్పెన్స్ కొనసాగుతోంది. పింఛన్ల పంపిణీలో కీలకంగా పనిచేసే వలంటీర్లు లేకుండానే గత నెల పింఛన్లను ఒక్కరోజులోనే పంపిణీ చేసింది ప్రభుత్వం. దీంతో వలంటీర్లు అవసరం ఏముందనే ప్రశ్న తలెత్తింది. కార్యకర్తల పునరావాసానికి ఈ వ్యవస్థను వాడుకోవాలని కూటమి పార్టీల్లోని కొందరు నేతలు సూచించడంతో తాజాగా వలంటీర్లను కొనసాగించే విషయమై ప్రభుత్వం సానుకూలంగా ఉందంటున్నారు. గత ప్రభుత్వంలో ఉన్నవారిని కూడా కొనసాగిస్తారా? లేక కొత్తగా రిక్రూట్మెంట్ చేపట్టి తమ వారిని నియమించుకుంటారా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి గత ప్రభుత్వంలో నియమితులైన వలంటీర్లలో కొందరిపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. అప్పటి ప్రభుత్వం కూడా వలంటీర్లు తమ కార్యకర్తలే అంటూ చెప్పుకోడానికి ప్రాధాన్యమిచ్చింది.
దీంతో వలంటీర్ల పనితీరుపై టీడీపీతోపాటు జనసేన, బీజేపీ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఐతే కేవలం ఐదు వేల రూపాయల వేతనం కోసం పనిచేసిన వారిపై కక్ష కట్టినట్లు వ్యవహరించడం సరికాదనే అభిప్రాయం ఇప్పుడు ప్రభుత్వ పెద్దల్లో వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. వివాదాస్పద వైఖరి ఉన్నవారు ఇప్పటికే తప్పుకున్నారని, ప్రస్తుతం ఏ పార్టీతో సంబంధం లేని వలంటీర్లు మాత్రమే ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వానికి పార్టీకి మధ్య వారధిగా పనిచేసే వలంటీర్ వ్యవస్థను సక్రమంగా వాడుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఐతే ప్రస్తుతం 50 ఇళ్లకు ఓ వలంటీర్ ఉండగా, వీరి పరిధిని పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు చెబుతున్నారు. ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఇకపై ప్రతీ వంద ఇళ్లకు ఓ వలంటీర్ ఉండే అవకాశం ఉందంటున్నారు. ఇదే నిజమైతే ప్రస్తుతం ఉన్న వలంటీర్లే సరిపోయే అవకాశం ఉంటుంది. కొత్తగా ఎవరినీ నియమించాల్సిన అవసరం ఉండదు. ఇలా ఉన్నవారిలో వైసీపీ అనుకూల వలంటీర్లకు ఉద్వాసన చెప్పడం ఎలా అన్నవిషయమై ప్రభుత్వం సీరియస్గా ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీ అనుకూల వలంటీర్ల స్థానంలో తమవారిని నియమించడంపై క్లారిటీ వచ్చాకే ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. వలంటీర్ల వ్యవస్థపై ప్రభుత్వ వైఖరి స్పష్టమవ్వాలంటే మరికొన్నాళ్లు పట్టే అవకాశం ఉందంటున్నారు. మొత్తానికి మంత్రి వ్యాఖ్యలు.. ప్రభుత్వ ఆలోచన పరిశీలిస్తే వలంటీర్లు కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయనే విషయం సుస్పష్టం అవుతోంది.

## విశ్వం ఎటు పోతోంది?

ఈ విశ్వమంతా యుద్దాల మయం కావొస్తోంది. శాంతికి, చర్చలకు సమాధానమే లేదు. దాదాపు రెండు సంవత్సరాల నుంచి రష్యా, ఉక్రైన్ యుద్ధం పరిష్కారం దిశలో సాగలేదు. ఇప్పటికే రెండు దేశాలు కావలసినంత నష్టాన్ని మూటగట్టుకున్నాయి. ఇంకో వైపు హమాస్ పై ఇజ్రాయెల్ కాల్పులు ఆగటం లేదు. ఇప్పుడు తాజాగా లేబ నాన్ రంగంలోకి వచ్చింది. ఇజ్రాయెల్ లోని ఓ సాకర్ గ్రౌండ్ లో ఆడుకుంటున్న చిన్నారులపై, మరియు అక్కడున్న వ్యక్తుల మరణం చూసి ఇజ్రాయెల్ ఆగ్రహం వెలిబుచ్చింది. దాడిలో మా ప్రమేయం లేదు అని లెబ నాన్ చెబుతున్న ఇజ్రాయెల్ నమ్మడం లేదు. లెబ నాన్ తగిన మూల్యం చెల్లించు కుంటుందని, ప్రతీకారం తీర్చుకునే తీరు తాం అని ఇజ్రాయెల్ ప్రకటన సారాంశం.ఇజ్రాయెల్, లెబ నాన్ దాడి చేస్తే తగిన బుద్ధి చెబుతామని ఇరాన్ పేర్కొనడం ప్రపంచాన్ని కలవర పెడుతోంది. ఇలా దేశాలు ప్రతీకార జ్వాల ల తొ రగిలిపోతున్నాయి. వాటికి ప్రతీకార దాడులే ముఖ్యమైనవి.ఇలా చిన్న, చిన్న యుద్దాలే విశ్వాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అంతర్జాతీయ శాంతి ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు సాధించుకుంటాం పలువురిని వేదిస్తున్న ప్రశ్న. ఒకటి ముగిసే లోగా మరొకటి మొదలవుతావుంది. ఇవి ఇలా ఉంటే ఉత్తర, దక్షిణ కోరియాలా మధ్య వైరం ఈనాటిది కాదు. వీటి మధ్య కూడ తీవ్ర ఉద్రిక్తతలు ఉన్నాయి. ఇవే కాకుండ ఆసియాలో చైనా, తైవాన్ మాదే అంటోంది. అదే విధంగా చైనా, భారత్ మధ్య సరిహద్దు సమస్య ఉండనే ఉంది. చైనా దాడులన్నీ భారత్ తిప్పి కొట్టింది. భారత్ సంయమనం చూపెడుతోంది కాబట్టి సరి పోయింది. అయినా చైనా పెట్రేగిపోతూనే ఉంది. దాని పైత్యం ఇంకా చల్లారా లేదు. భారత్ లోని భూభాగాలు తమవే అని విరుద్ధ ప్రకటనలు చేస్తుంది. దీనికి భారత్ దీటుగా నే సమాధానమిచ్చింది. భారత్ ధైర్యానికి చైనా కు వణుకు వచ్చి పాక్ తొ జత కట్టింది. పాక్ కావలసింది భారత్ ను భయందోళనకు గురి చేయడమే. ఇలా విశ్వమంతా పరస్పర మాటలతో, దాడులతో భీతావహ వాతావరణం తొ ఉంది. ఏ దేశం ఎక్కడ దాడి చేస్తుందో అనే భయం తొ ఈ విశ్వం నడుస్తోంది. శాంతిని నెలకొల్పాలి అనే లక్ష్యం తొ ఏర్పడిన ఐక్యరాజ్య సమితి సైతం చేష్టలుడిగి నట్లు ఉండిపోయింది. దాని ఆశయం అది మరచిపోయినట్లు ఉంది. ముందు ఐక్యరాజ్య సమితిని బలోపేతం చేయాలి, దాన్ని సంస్కరించాలి. లేకపోతే దేశాలను కట్టడి చేయలేము.భద్రతా మండలిని కూడ విస్తరించాలి. శాశ్వత సభ్య దేశాలు ఎప్పటినుంచో ఉన్నాయి ఆరవ దేశం చేరుటకు భారత్ కు అన్ని హంగులు ఉన్నాయి. అయితే రాజకీయ కారణాలు తొ భారత శ శ్వా త దేశంగా చేరుటకు కొన్ని దేశాలు అడ్డుపుల్ల వేశాయి. భారత్ చేరితే చాలా వరకు అశాంతి ఉండకపోవచ్చు. సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలనే తలంపు భారత్ ది. ఈ దిశలో భారత్ రెండవ ఐక్యరాజ్య సమితి గా పేరు గడిస్తుందనిభోగట్టా. అందుకే భారత్ కు స్థానం దక్కలేదనేది మరో విషయం. ఏది ఏమైనా విశ్వం శాంతి తొ ఉండాలి. దేశాల మధ్య పరస్పర పగ, ప్రతీకార వైఖరి ఉండరాదు. మేము ప్రతీకారం తోనే ముందుకు పోతాం అంటే ఇటలీ నియంత బానిటో ముస్సోలిని మాటలు "అంతర్జాతీయ శాంతి పిచ్చి వాడు కనే కల " అనే మాటలు నిజమువుతాయి. నిజమే ఇప్పుడు అంతర్జాతీయ శాంతి అనేది లేనే లేదు. దాడులు, కాల్పులు, ఒక దేశ భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురాశ, దేశాలను అస్థిరపరచాలనే దుగ్ధ ఎక్కువైంది. ప్రతీ దేశం అభివృద్ధి చెందాలి అంటే సహకారం, నమ్మకం ముఖ్యం. విశ్వం కోరుకునేది అదే.

ఎల్లారెడ్డి
93915 23027

# బిజినెస్

## ఫ్లాట్ గా ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 23, నిఫ్టీ ఒక పాయింట్ చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం సరికొత్త రికార్డులను తాకి చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. బ్యాంకింగ్, ఎల్ అండ్ టీ షేర్లతో దూసుకెళ్లిన సూచీలు.. ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 81,908 పాయింట్ల వద్ద, నిఫ్టీ 24,999.75 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాలను తాకాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఫ్లాట్‌గా చివరికి ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,679 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,135.91 – 81,908.43 మధ్య కదలాడింది. అంటే ఓ దశలో 600 పాయింట్ల మేర లాభపడింది. చివరికి 23.12 పాయింట్ల లాభంతో 81,355.84 వద్ద ముగిసింది. నిఫ్టీ 1.25 పాయింట్స్ లాభపడి 24,836.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.74గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌బీఐ షేర్లు లాభపడగా.. టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.26 డాలర్లు, బంగారం ఔన్సు 2391 డాలర్లు చొప్పున ట్రేడవుతున్నాయి.



## హైదరాబాద్‌లోభారీగా నకిలీ పురుగుమందుల స్వాధీనం



హైదరాబాద్ – వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతున్న నకిలీ పురుగుమందుల విక్రేతల ఆటకట్టిసూ పోలీసులు జరిపిన దాడులలో పేరొందిన కంపెనీల ఉత్పత్తులు బయటపడ్డాయి. మోసపూరిత కార్యకలాపాలను అణిచివేసే ప్రక్రియలో భాగంగా హైదరాబాద్లో ఇటీవల జరిపిన దాడిలో ఎనిమిది బహుళజాతి సంస్థలు మరియు ప్రఖ్యాత భారతీయ కంపెనీలైనటువంటి ధనుక, సింజెంటా, ఎఫ్ఎంసి, కోర్టవా ,ర్యాలీస్ , ఇండోఫిల్ , పై మరియు బేయర్ వంటి సంస్థల నకిలీ ఉత్పత్తులు ఉన్నట్లు వెల్లడైంది. నకిలీ వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేయడానికి పెద్దఎత్తున ఏర్పడ్డ ముఠాలపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ దాడి జరిగింది. ఈ నకిలీ వస్తువులు పంటల నాణ్యతను దెబ్బతీయడమే కాకుండా దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధికి ముప్పు తెస్తాయి. వ్యవసాయం, వినియోగదారుల రక్షణ మరియు జాతీయ ప్రయోజనాలపై ఈ నకిలీ పురుగుమందులు చూపే ప్రభావం పరిగణలోకి తీసుకుంటే ఈ ఆపరేషన్ స్థాయి ఆందోళనకరంగా ఉంది. ఇటువంటి నకిలీ రాకెట్లకు వ్యతిరేకంగా చురుకుగా సమాచారాన్ని సేకరిస్తున్న మరియు స్థానిక అధికారులతో సన్నిహితంగా పనిచేస్తున్న ఇండిపెండెంట్ కన్సల్టెంట్ శ్రీ ప్రదీప్ శర్మ ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను అందించారు.

## ఎల్&టి కి క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ పెద్ద ఆర్డర్




ముంబై : భారతదేశం మరియు విదేశాలలో సబ్‌స్టేషన్లు మరియు ట్రాన్స్మిషన్ లైన్లను ఏర్పాటు చేయడం కోసం కొత్త ఆర్డర్లను లార్సెన్ %ౌ% టూబ్రో యొక్క పవర్ ట్రాన్స్మిషన్ %ౌ% డిస్ట్రిబ్యూషన్ గెలుచుకుంది, ఇవి విస్తారమైన, ఇంటర్కనెక్ట్ చేయబడిన విద్యుత్ నెట్వర్క్లో కీలకమైన అంశాలు. పటిష్టమైన గ్రిడ్ స్వచ్ఛమైన శక్తి పరివర్తనను వేగవంతం చేస్తుంది మరియు నమ్మదగిన, స్థితిస్థాపక విద్యుత్ సరఫరాను నిర్ధారిస్తుంది. భారతదేశంలో, రాజస్థాన్లోని జైసల్మేర్/ బార్మర్ రెన్యూవబుల్ ఎనర్జీ జోన్ నుండి మధ్యప్రదేశ్లోని సబ్‌స్టేషన్లకు తదుపరి ఇంటర్కనెక్షన్ల కోసం విద్యుత్ తరలింపుతో సంబంధం ఉన్న రెండు 765కెవి %ఎ% డబుల్ సర్క్యూట్ ట్రాన్స్మిషన్ లైన్ ప్యాకేజీలను అమలు చేయడానికి పిటి%ౌ%డి ఆర్డర్లను అందుకుంది.
స్థిరమైన మరియు సమర్థవంతమైన విద్యుత్ సరఫరాను అందించడం కోసం సౌదీ అరేబియా మధ్య ప్రాంతంలో 380కెవి నెట్వర్క్ను బలోపేతం చేస్తోంది. 380కెవి సబ్‌స్టేషన్ మరియు 380కెవి ఓవర్హెడ్ లైన్ విభాగాలను నిర్మించడానికి ఆర్డర్లను పొందింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో,సిటి%ౌ%డి 220 కెవి సబ్‌స్టేషన్ మరియు మూడు 132 కెవి సబ్‌స్టేషన్లను నిర్మించడానికి ఆర్డర్లను పొందింది. ఈ సబ్‌స్టేషన్లను నెట్వర్క్కు జోడించడం వల్ల దుబాయ్ మరియు అబుదాబిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా యుటిలిటీలు సహాయపడతాయి.

### 403 మంది ఐటిఐ - పాలిటెక్నిక్ విద్యార్థులకు
## హ్యుందాయ్ మోటర్ఉపాధి



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ (హెచ్ఎంఐఎల్), దేశవ్యాప్తంగా తొమ్మిది భారతీయ రాష్ట్రాల్లోని తమ డీలర్ నెట్వర్క్లో ఐటిఐ లు మరియు పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ల నుండి 403 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను అందించినట్లు ప్రకటించింది. ఐటిఐలు మరియు పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్లలో ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని హెచ్ఎంఐఎల్ నిర్వహించటంతో పాటుగా దాని విస్తృత శ్రేణి నెట్వర్క్ డీలర్ల వద్ద అర్థవంతమైన ఉపాధి అవకాశాలను పొందడానికి విద్యార్థులకు మరింతగా సహాయం చేస్తుంది. ఇటీవలి రిక్రూట్మెంట్ డ్రైవ్ ను అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ మరియు గుజరాత్లలో నిర్వహించారు.'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ' అనే హ్యుందాయ్ అంతర్జాతీయ లక్ష్యంకు కట్టుబడి, హెచ్ఎంఐఎల్ జీవితాలను సుసంపన్నం చేయడం మరియు భారతదేశ యువత కలలను సాకారం చేయడం , మెరుగైన భారత్ను నిర్మించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం ద్వారా, హెచ్ఎంఐఎల్ విద్యార్థులకు పరిశ్రమ-సన్నద్ధమైన నైపుణ్యాభివృద్ధి, తాజా సాంకేతికతల పట్ల అవగాహనను కల్పించటం, ఉద్యోగ శిక్షణ మరియు కోర్సు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలను నిర్ధారించడానికి ఒక పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో సహాయపడుతుంది. గ్రాడ్యుయేషన్ డే వేడుకపై హెచ్ఎంఐఎల్ హోల్-టైమ్ డైరెక్టర్ మరియు సీఓఓ- శ్రీ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హెచ్ఎంఐఎల్ భారతదేశానికి కట్టుబడి ఉంది మరియు భారత ప్రభుత్వం యొక్క 'స్కిల్ ఇండియా' కార్యక్రమంకు మద్దతు ఇస్తుండటం పట్ల మేము గర్విస్తున్నాము. ఇటీవలి ప్రోగ్రామ్ విద్యార్థులు సరికొత్త సాంకేతికతలలో శిక్షణ పొందారని మరియు వారు తమ ఉద్యోగంలో మొదటి రోజు నుండి సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారని నిర్ధారిస్తుంది. దేశవ్యాప్తంగా మరింత ఎక్కువ మంది యువతకు శిక్షణ ఇవ్వాలని హెచ్ఎంఐఎల్ యోచిస్తోంది, తద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని పొందడంలో సహాయం చేస్తుంది..." అని అన్నారు.

## ఉద్యోగ కల్పనకు సువర్ణ అవకాశాలు

**2024 కేంద్ర బడ్జెట్పై ఎన్ఎస్ఈ ఎండీ %ౌ% సీఈఓ ఆశిష్కుమార్ చౌహాన్**



" ఆర్థిక సంవత్సరం 2024-25 కు గానూ " ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ సమర్పించిన బడ్జెట్, ప్రభుత్వ రంగంతో పాటు ఉద్యోగాల కల్పనలో ప్రైవేట్ రంగం కూడా పాలుపంచుకునేలా చేయడం ద్వారా భారతదేశంలో ఉద్యోగాల కల్పనకు భారీ పూచీకత్తును అందించారు, అదే సమయంలో భారతదేశం నంబర్ 1 స్టార్టప్ నేషన్గా మరియు పారిశ్రామికవేత్తల దేశంగా అవతరించేలా ఏంజెల్ ట్యాక్స్ పై మినహాయింపు అలాగే ముద్ర లోన్ స్కీమ్ పరిమితిని ఒక్కో వ్యక్తికి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచడం ద్వారా భరోసా ఇచ్చారు. వర్క్ఫోర్స్లో మహిళల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేందుకు , భారతదేశం మరింత జనాభా డివిడెండ్ను పొందడంలో సహాయపడేందుకు భారతదేశ కార్మిక శక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడంపై కూడా ఆమె దృష్టి సారించారు. ఉద్యోగాల కల్పనలో భాగంగా నైపుణ్యాభివృద్ధి చేయాలనే ఆమె ఆలోచన స్వాగతించ తగినది, అయితే మౌలిక వసతుల వ్యయాన్ని చెక్కుచెదరకుండా ఉంచడం మరియు ద్రవ్య లోటును 5.1% అంచనా నుండి 4.9% వద్ద తగ్గించడం వినూత్నమైన ఆలోచన. 2025-26లో 4.5% ఆర్థిక లోటుకు గ్లైడ్ పాత్ ఇవ్వడం ద్వారా భారతదేశం యొక్క దీర్ఘకాలిక క్రెడిట్ రేటింగ్ మెరుగుపడుతుందని నిర్ధారిస్తూ ప్రత్యక్ష లేదా పరోక్ష పన్నుల నిర్మాణంతో పెద్దగా సంబంధం లేకుండా ఈ విషయాలన్నీ సాధించబడనున్నాయని వెల్లడించారు. మొత్తంగా, ఇది 10/10 బడ్జెట్." అని మర్షం వ్యక్తం చేసారు.

## మార్వెల్ మ్యాడ్నెస్ పోకో ఎఫ్ 6 విడుదల




దేశ వినియోగదారు సాంకేతిక రంగంలో వేగవంతమైన వృద్ధికి పర్యాయపదంగా ఉన్న పోకో బ్రాండ్, నేడు భారతదేశంలో డెడ్పూల్ లిమిటెడ్ ఎడిషన్ పోకో ఎఫ్ 6 ని విడుదల చేసేందుకు మార్వెల్ స్టూడియోస్తో అద్భుతమైన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ ప్రత్యేకమైన భాగస్వామ్యం డెడ్పూల్ మరియు వోల్వరైన్ పేరుతో ఐకానిక్ డెడ్పూల్ ఫ్రాంచైజీలో మూడవ చిత్రం థియేటర్లలో విడుదలకు ముందుగా వినియోగదారులకు అందుబాటులోకి వస్తోంది. డెడ్పూల్ సిరీస్ను ఆస్వాదిస్తున్న ప్రజలు, అభిమానుల ప్రజాదరణను దృష్టిలో ఉంచుకుని చేస్తున్న ఈ విడుదల దేశవ్యాప్తంగా ఉన్న మార్వెల్ అభిమానులలో ఉత్సాహాన్ని నిస్సందేహంగా పెంచనుంది. డెడ్పూల్ లిమిటెడ్ ఎడిషన్ పోకో ఎఫ్ 6 అనేది పోకో వినూత్న స్ఫూర్తికి, మార్వెల్ ఆకర్షణీయమైన ప్రపంచానికి నిదర్శనం. డిటెయిల్స్కు ఖచ్చితమైన శ్రద్ధతో రూపొందించిన ఈ ప్రత్యేక ఎడిషన్ స్మార్ట్ఫోన్లో డెడ్పూల్ మరియు వోల్వరైన్లకు నివాళులు అర్పించే అద్భుతమైన కస్టమ్ డిజైన్ ఉంటుంది. పరికరం వెలుపలి భాగం డెడ్పూల్ ఐకానిక్ రెడ్ మరియు బ్లాక్ కలర్ స్కీమ్లతో, దాని లోగోతో నిండుగా ఉంటుంది. అత్యాధునిక సాంకేతికత మరియు ఐకానిక్ డెడ్పూల్ సౌందర్యాల అద్భుతమైన సమ్మేళనాన్ని అభిమానులు ఆశించవచ్చు. మార్వెల్ ఔత్సాహికులు, స్మార్ట్ఫోన్ అభిమానులు తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుకునే పరికరంగా దీన్ని తయారు చేశారు. "డెడ్పూల్ లిమిటెడ్ ఎడిషన్ పోకో ఎఫ్ 6ని విడుదల చేసేందుకు మార్వెల్ స్టూడియోస్తో మా భాగస్వామ్యానికి మేము చాలా సంతోషిస్తున్నాము. డెడ్పూల్ ఫ్రాంచైజీ పట్ల వారి మక్కువను మరింత ముందుకు తీసుకువెళ్లడం ద్వారా మార్వెల్ అభిమానులతో నిజంగా లీనమయ్యే మరియు ఇంటరాక్టివ్ పద్ధతిలో పాల్గొనడం ఈ భాగస్వామ్య లక్ష్యం" అని పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ పేర్కొన్నారు. "డెడ్పూల్ పాప్ కల్చర్ ఒక ఫినామినాగా మారింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అభిమానుల ఆకాంక్షలతో ప్రతిధ్వనిస్తుంది. డెడ్పూల్ లిమిటెడ్ ఎడిషన్పో పోకో ఎఫ్ 6 కో వినూత్న స్ఫూర్తిని, డెడ్పూల్ బోల్డ్నెస్ను, అసాధారణమైన పాత్రను సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది. ఈ భాగస్వామ్యం మా సాంకేతికతతో, దేశవ్యాప్తంగా అవగాహన ఉన్న వినియోగదారులు, మార్వెల్ అభిమానుల ఆకాంక్షలకు అనుగుణంగా బలంగా ప్రతిధ్వనిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని ధీమా వ్యక్తం చేశారు.

## హ్యుందాయ్ యాంటీవోర్టా ను ఆవిష్కరించిన అమిత్ అగర్వాల్



న్యూఢిల్లీలోని ప్రఖ్యాత తాజ్ ప్యాలెస్ లో నిర్వహించిన 17వ హ్యుందాయ్ ఇండియా కోటియర్ లో యాంటీవోర్టాను శ్రీ అమిత్ అగర్వాల్ గారు ఆవిష్కరించారు. యాంటీవోర్టా అంటే రోమన్ ప్రజల నమ్మకాల ప్రకారం రోమన్ భవిష్యత్ దేవత పేరు ఇది. సరికొత్త ఫ్యాషన్ కు సింబల్ గా యాంటీవోర్టాను ప్రతీ ఒక్కరూ గుర్తిస్తారు. ఇంకా చెప్పాలంటే ఇప్పటి సమయం మరియు విశ్వం యొక్క శాశ్వతమైన బంధానికి ప్రతీకగా ఈ రోమన్ భవిష్యత్ దేవత గురించి చెప్తారు. అందుకే ఈ ఎక్స్ పో ప్రదర్శించిన కలెక్షన్ ను ఒక తాత్వికమైన, పౌరాణిక, మత పరమైన, శాస్త్రీయ కలక్షన్ గా అభివర్ణిస్తారు. "మా కోటియర్ కలక్షన్ సంప్రదాయ ఫ్యాషన్ సరిహద్దులను అధిగమించింది. ఇంకా చెప్పాలంటే మానవత్వం యొక్క ప్రాథమిక సారాంశాన్ని ఇది గుర్తించి దాన్ని అనుసరిస్తుంది. ఐదు విభిన్నమైన మరియు పరస్పరం అనుసంధానించబడిన అంశాలుగా సమయాన్ని ఊహించడం ద్వారా, మేము మా కథనాన్ని ఫ్యాషన్ రంగానికి మించి విస్తరించాం. సృజనాత్మక అన్వేషణ యొక్క మా కొనసాగుతున్న ప్రయాణంలో యాంటీవోర్టా కీలకమైన క్షణాలను సూచిస్తుంది. ఈ ఎక్స్ పో విజయవంతం కావాడానికి మాకు ఎంతో సహాయ సహకారాలు అందించిన మా కీలక భాగస్వాములైన లెన్స్ కార్ట్, నైన్ వెస్ట్, లోటస్ మేకప్ మరియు ఈశ్వరీ వారి అమూల్యమైన సహకారానికి మేము మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు శ్రీ అమిత్ అగర్వాల్. %ూచీజు౧ూ=ూూ% అనేదానికి విభిన్నమైన గుర్తింపు ఉంది. ఇంకా చెప్పాలంటే ఇది సమయానికి ఉన్న అద్భుతమైన గుర్తింపుని ఆవిష్కరిస్తుంది. ఐదు విభిన్న గుర్తింపుల ద్వారా సమయం యొక్క చమత్కారమైన అన్వేషణను సూచిస్తుంది. ప్రతి ఒక్కటి ప్రత్యేకమైన దృక్పథాన్ని కలిగి ఉంటాయి. ఈ గుర్తింపులు విభిన్న మార్గాల్లో సమయం యొక్క గొప్పదనాన్ని గురించి చెప్తాయి. ఎలాగంటే అప్పటివరకు ఉన్న క్షణాల నుండి శాశ్వతమైన చక్రాల వరకు, ఒక మాంత్రికుడి పాత్ర నుండి సమతౌల్య కేంద్రం వరకు అన్నమాట. ఈ కలక్షన్ బ్రాండ్ యొక్క విలక్షణమైన శైలి మరియు తత్వశాస్త్రంతో సజావుగా అనుసంధానించబడిన వినూత్న వస్త్రాలు మరియు సాంకేతికతలను పరిచయం చేస్తుంది, ఇది నిజంగా విలక్షణమైన మరియు ఆలోచింపజేసే కథనాన్ని రూపొందించింది. ఈ వైవిధ్యమైన తాత్కాలిక అనుభవాలను పరిశోధించడం ద్వారా, %ూచీజు౧ూ=ూూ% సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే కాకుండా సమయం యొక్క స్వభావంపై లోతైన భావోద్వేగ మరియు తాత్విక ప్రతిబింబాన్ని ప్రేరేపించడం కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కలక్షన్ కు సంబంధించి కొత్త కోటియర్ లైన్ అనేది పరిణామం, శాశ్వతత్వం, భావోద్వేగం, మూలకాలు మరియు సమతౌల్యాన్ని గురించి చాటి చెప్తుంది. లెన్స్ ల ద్వారా కోటియర్ ను పునర్నిర్వచించాలనే లక్ష్యంతో, సృజనాత్మకత జోడించడం మా కొనసాగింపునకు నిదర్శనం. లోతైన తాత్విక విచారణతో ఫ్యాషన్ని పెనవేసుకోవడం ద్వారా, అమిత్ అగర్వాల్ల దృష్టి ఈ భావనలను ఆకర్షణీయమైన దృశ్యమాన కథనంగా ఎలా మారుస్తుందో ఈ సేకరణ సాక్ష్యమిస్తుంది. "మేము ఇప్పుడిప్పుడే పండుగల సీజన్ కోసం ప్రత్యేకంగా తయారవుతున్నాము. ఇలాంటి సమయంలో ఇండియా కోటియర్ వీక్ 2024లో షోకేస్ కోసం ఫుట్వేర్ పార్టనర్గా అమిత్ అగర్వాల్తో కలిసి పనిచేయడం చాలా థ్రిల్ అయ్యాం. ఇక్కడ నైన్ వెస్ట్ రన్వే-రెడీ హీల్స్తో జత చేయబడింది. ఐకానిక్, టైమ్ లెస్ సిల్హౌట్లు స్టైలిష్ సీన్ కోసం సరైన మిశ్రమాన్ని సృష్టిస్తాయి. ఇంకా మంచి విషయం ఏమిటంటే, ఈ హీల్స్ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన బాటా స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి, అని అన్నా రు బాటా ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ దీపికా దీప్తి.

## 1 లక్ష మంది కస్టమర్లను చేరుకున్న కొత్త హ్యుందాయ్ క్రీటా 2024




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన అత్యధికంగా అమ్ముడైన ఎస్యువి- కొత్త హ్యుందాయ్ క్రీటా 2024 కోసం లక్ష విక్రయాలను ప్రకటించింది. జనవరి 2024లో ప్రారంభించబడిన వివాదరహిత, అల్టిమేట్ ఎస్యువి కేవలం 6 నెలల్లోనే లక్ష మంది వినియోగదారులను ఆహ్లాదపరిచింది. దాని ప్రయోగ. ఆధునిక సాంకేతికత, అసాధారణమైన భద్రత, ఉత్తేజకరమైన పనితీరు, సౌలభ్యం మరియు సౌలభ్యం ఫీచర్లతో, కొత్త హ్యుందాయ్ క్రీటా వినియోగదారులచే ఆరాధించబడింది మరియు పరిశ్రమలో ఎటువంటి సవాలు లేకుండా ఉంది. ఈ ఘనతపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఓఓ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "కొత్త హ్యుందాయ్ క్రీటా 2024 విశేషమైన విజయంతో మేము సంతోషిస్తున్నాము. మా ఎస్యువి ఒక లక్ష విక్రయాల మైలురాయిని సాధించింది, దాని బలమైన అభిమానులను పునరుద్ఘాటించింది. హ్యుందాయ్ క్రెటా భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో కొత్త బెంచ్మార్క్ను నెలకొల్పడం మరియు కస్టమర్లను ఆహ్లాదపరుస్తుంది అని మేము విశ్వసిస్తున్నామన్నారు. హ్యుందాయ్ యొక్క గ్లోబల్ డిజైన్ లాంగ్వేజ్ ఆఫ్ 'సెన్సుయస్ స్పోర్టినెస్' ఆధారంగా, కొత్త హ్యుందాయ్ క్రీటా కొత్త యుగం, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కస్టమర్లను అన్వేషించే స్ఫూర్తిని స్వీకరించే బోల్డ్ డిజైన్ను అందిస్తుంది. కొత్త హ్యుందాయ్ క్రీటా 2 , దాని బలమైన రహదారి ఉనికి మరియు అధునాతన స్థాయి 2 ఎడాస్ సేఫ్టీ సూట్, శక్తివంతమైన 1.5 లీటర్ టర్బో జిడిఐ ఇంజిన్ మరియు సౌలభ్యం మరియు యాక్టివ్ %ౌ% పాసివ్ సేఫ్టీ ఫీచర్ల వంటి ఫీచర్లతో భారతదేశంలో ఎస్యువి ల్యాండ్స్కేప్ను మరోసారి పునర్నిర్వచించింది. పనోరమిక్ సన్రూఫ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, వెంటిలేటెడ్ సీట్లు, 10.25-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ మరియు 360-డిగ్రీ కెమెరా వంటి ఫీచర్లతో, కొత్త హ్యుందాయ్ క్రీటా 2024 అత్యుత్తమ డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి వినూత్న సాంకేతికతతో ప్యాక్ చేయబడింది.

## హైదరాబాద్‌లో యూనిటీ బ్యాంక్ శాఖలు ఆరంభం




హైదరాబాద్ : డిజిటల్ ఫస్ట్ బ్యాంక్, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (యూనిటీ బ్యాంక్), ఐదు కొత్త శాఖలను ప్రారంభించడంతో ముత్యాల నగరం – హైదరాబాద్లో తమ కార్యకలాపాలను ప్రారంభించింది. నగరంలో పెరుగుతున్న వ్యాపార అవకాశాలపై ఆధారపడి యూనిటీ బ్యాంక్ , ఖాతాదారులకు డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను యూనిటీ బ్యాంక్ అందిస్తుంది, ఎంఎస్ఎంఈల కు వ్యాపార రుణాలను అందజేస్తుంది మరియు మరీ ముఖ్యంగా హైదరాబాద్ వాసులకు తెలివైన, వేగవంతమైన మరియు మరింత సౌకర్యవంతమైన బ్యాంక్తో బ్యాంకింగ్ చేయటానికి అవకాశం కల్పిస్తుంది. నగరం లో తమ కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని గుర్తించేలా , యూనిటీ బ్యాంక్ ప్రస్తుతం దిల్సుఖ్నగర్, ఎస్ ఆర్ నగర్, మౌలాలీ, సుచిత్ర క్రాస్రోడ్ మరియు కూకట్పల్లి లో అత్యాధునిక శాఖలను ప్రారంభించింది. త్వరలో మరిన్ని శాఖలను ప్రారంభించనుంది. యూనిటీ బ్యాంక్ సీనియర్ సిటిజన్లకు ఫిక్స్డ్ డిపాజిట్లను ఆకర్షణీయమైన వార్షిక వడ్డీ రేటు 9.50% లి తో అందిస్తుంది, అయితే రిటైల్ పెట్టుబడిదారులు 9.00% వార్షిక వడ్డీ లి సంపాదిస్తారు. సేవింగ్స్ ఖాతాల కోసం, రూ. 5 లక్షలు కంటే ఎక్కువ డిపాజిట్ నిల్వలపై యూనిటీ బ్యాంక్ 7.50% వడ్డీని అందిస్తుంది. రూ. 1 లక్ష మరియు రూ. 5 లక్షలు కంటే ఎక్కువ డిపాజిట్ల కోసం 7.25% వార్షిక వడ్డీ అందిస్తుంది. అదనంగా, ఎంపిక చేసిన శాఖలలో లాకర్లు సరసమైన ధరలకు కూడా అందుబాటులో ఉంటాయి. యూనిటీ బ్యాంక్ ఎండి %ౌ% సీఈఓ ఇందర్జిత్ కామోత్రా మాట్లాడుతూ "అభివృద్ధి చెందుతున్న టెక్ మరియు బిజినెస్ హబ్గా నగరం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్లో మా కార్యకలాపాలను విస్తరించడం యూనిటీ బ్యాంక్కి ఒక వ్యూహాత్మక చర్య, 'సిటీ ఆఫ్ పెర్ల్స్'గా పేరుగాంచిన హైదరాబాద్ అరుదైన వజ్రాలు, పచ్చలు మరియు సహజ ముత్యాల వ్యాపారం కోసం అంతర్జాతీయ కేంద్రంగా నిలిచింది మరియు దాని ఔషధ , బయోటెక్నాలజీ సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందింది, హైదరాబాద్లో గణనీయమైన రీతిలో ఎంఎస్ఎంఈ మరియు హెచ్ఎన్ఐ జనాభాను కలిగి ఉంది. యూనిటీ బ్యాంక్ ఈ డైనమిక్ ల్యాండ్స్కేప్లోకి ప్రవేశించాలని లక్ష్యంగా పెట్టుకుంది. .మా డిజిటల్-ఫస్ట్ విధానం హైదరాబాద్లోని టెక్-అవగాహన ఉన్న నగర వాసుల నడుమ ప్రతిధ్వనిస్తుందని, వారి ఆర్థిక వ్యవహారాలను సౌకర్యవంతంగా మరియు సురక్షితంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నాము..." అని అన్నారు.

## పాఠశాలల్లో రూట్స్ 2 రూట్స్ఆర్ట్ వర్క్‌షాప్‌లు




కళలు , సంస్కృతి మరియు వారసత్వాన్ని ప్రోత్సహించడానికి అంకితమైన ఢిల్లీకి చెందిన లాభాపేక్షలేని సంస్థ, రూట్స్2రూట్స్ , తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని పాఠశాలల్లో ఆర్ట్ వర్క్షాప్లను నిర్వహించనుంది. సాంప్రదాయ సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ పాఠ్యాంశాల్లో కళలను చేర్చడం ద్వారా దానిని సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మరియు గణితం గా మార్చటం ద్వారా భారతదేశ నూతన విద్యా విధానం (ఎన్ఈపి) అమలుకు మద్దతుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది, ఈ వర్క్షాప్లలో కళాకారులు మరియు ఆర్ట్ టీచర్లతో లైవ్ సెషన్లు ఉంటాయి, వారు ఒడిస్సీ మరియు కథక్ కళారూపాలలో విద్యార్థులకు విద్యను అందించడానికి పాఠశాలలను సందర్శిస్తారు. ఇంటరాక్టివ్ సెషన్లు విద్యార్థులకు నిపుణుల నుండి నేరుగా నేర్చుకోవడానికి, ప్రత్యక్ష ప్రదర్శనలను చూడటానికి మరియు ప్రశ్నోత్తరాల సెషన్లలో పాల్గొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తాయి. వర్క్షాప్లు జూలై 26న ప్రారంభమై . తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని పాఠశాలల్లో ఆగస్టు 9 వరకు కొనసాగుతాయి. ప్రఖ్యాత కథక్ డ్యాన్సర్ అఖిలేష్ పటేల్, ఆంధ్రప్రదేశ్లో వర్క్షాప్లు నిర్వహిస్తారు మరియు తెలంగాణలో ఒడిస్సీ డ్యాన్సర్, శోమృత మండల్ వర్క్షాప్లు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం గురించి రూట్స్ 2 రూట్స్ వ్యవస్థాపకుడు రాకేష్ గుప్తా మాట్లాడుతూ, "విద్యార్థుల సమగ్ర వికాసానికి కళలను పాఠ్యాంశాల్లోకి చేర్చడం చాలా అవసరం. ఇది వారి సాంస్కృతిక అవగాహన మెరుగుపరచడం తో పాటుగా సృజనాత్మకతను పెంచుతుంది. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఆర్ట్ ఎడ్యుకేషన్ ను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది" అని అన్నారు.

### మోతీలాల్ ఓస్వాల్ మొబిక్ 7వ ఎడిషన్ 'మార్కెట్ కా అమృత్ కాల్'




ముంబై: మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 7వ ఎడిషన్ మోతీలాల్ ఓస్వాల్ బిజినెస్ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్ (మొబిక్)ని 2024 జూలై 27 మరియు 28 తేదీల్లో ముంబైలో నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఫ్రాంఛైజ్ నెట్వర్క్, అలాగే బ్రోకింగ్ మరియు సేవలలో అత్యుత్తమతను గుర్తించడం. గ్లోబల్ హెడ్విండ్లు ఉన్నప్పటికీ భారతీయ స్టాక్ మార్కెట్ స్థితిస్థాపకంగా ఉంది, అందువల్ల ఈ సంవత్సరం మొబిక్ థీమ్ 'మార్కెట్ కా అమృత్ కాల్' చుట్టూ కేంద్రీకృతమై ఉంది, ఇది స్టాక్ మార్కెట్ యొక్క రాబోయే వృద్ధి వేవ్ను జరుపుకుంటుంది. ఈవెంట్ థీమ్ అమృత్ను గుర్తించింది తయారీ, ఫార్మా, డిఫెన్స్, ఇన్ఫ్రా, ఎఫ్ఎంసిజి మరియు ఆటోమొబైల్ వంటి రంగాలలో కాల్ చేస్తుంది. మొబిక్ విజయవంతమైన 7 వ ఎడిషన్లో మాట్లాడుతూ, మోతీలాల్ మోతీలాల్ ఓస్వాల్ గ్రూప్ యొక్క ఎండి %ౌ% సీఈఓ ఓస్వాల్ మాట్లాడుతూ, "భారతదేశంలో డీమ్యాట్ ఖాతా రిజిస్ట్రేషన్లలో ఇటీవలి పెరుగుదల భారతీయ ఈక్విటీ మార్కెట్లపై భారతీయుల పెరుగుతున్న ఆసక్తి మరియు విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. భారతీయులు మునుపెన్నడూ లేనంతగా సహకారం అందించడానికి మరియు అదే సమయంలో ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. భాగస్వామ్యాన్ని సులభతరం చేసే బాధ్యత మనపై మరియు మా వ్యాపార భాగస్వాములపై ఉంది – , ఇది ఫార్మాస్యూటికల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి కీలకమైన పరిశ్రమలలో కూడా విస్తరిస్తుంది. , మరియు ఆటోమొబైల్స్."ఈ అపూర్వమైన వృద్ధి గురించి అవగాహన పెంచడం మా బాధ్యత అని పేర్కొన్నారు. ఎంఓఎఫ్ఎస్ఎల్, ఎండి సిఈఓ. అజయ్ మీనన్ మాట్లాడుతూ , "భారతీయ స్టాక్ల పట్ల పెట్టుబడిదారుల సెంటిమెంట్ సానుకూలంగా ఉన్నందున అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారతదేశం యొక్క వృద్ధి సామర్థ్యం జిడిపి వృద్ధికి సంబంధించిన ఐఎంఎఫ్ యొక్క అంచనాలో ప్రతిబింబిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో, భారతదేశం అన్ని ప్రధాన అభివృద్ధి చెందుతున్న మరియు అధునాతన ఆర్థిక వ్యవస్థలను అధిగమిస్తుందని అంచనా వేయబడింది మరియు భారత స్టాక్ మార్కెట్ వృద్ధి చెందుతోంది మరియు పెళుసుగా ఉన్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రకాశవంతమైన మచ్చలు అయిన భారతీయ ఈక్విటీలలో పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ మంది పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

## వాట్సాప్ ద్వారా పన్ను దాఖలు అవకాశాన్ని అందిస్తున్న క్లియర్ టాక్స్




న్యూఢిల్లీ – ప్రముఖ ఆన్లైన్ ట్యాక్స్-ఫైలింగ్ ప్లాట్ఫారమ్, తన సంచలనాత్మక వాట్సాప్ ఆధారిత ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ సొల్యూషన్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ వినూత్న పరిష్కారం సహాయంతో, సంక్లిష్టమైన ఫైలింగ్ విధానాల కారణంగా పన్ను వాపసులను తరచుగా కోల్పోతున్న భారతదేశంలోని దాదాపు 2 కోట్ల తక్కువ-ఆదాయ బ్లూ-కాలర్ కార్మికులు పన్నులను మరింత సులభంగా ఫైల్ చేయగలుగుతారు. ఈ నూతన పరిష్కారం వాట్సాప్ ద్వారా నేరుగా సజావు చాట్-ఆధారిత అనుభవాన్ని అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యొక్క శక్తిని ఉపయోగిస్తుంది, ఇది విస్తృత శ్రేణి వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం ఐటిఆర్ 1 మరియు ఐటిఆర్ 4 ఫారమ్లకు మద్దతు ఇస్తోంది, ఈ సేవ చాలా తక్కువ-ఆదాయ పన్ను చెల్లింపుదారుల అవసరాలను తీరుస్తుంది. భారతదేశం యొక్క విభిన్న భాషా వైవిధ్యతను అర్థం చేసుకుంటూ, అర్చిత్ గుప్తా,ఇంగ్లీష్, హిందీ మరియు కన్నడతో సహా 10 భాషలలో దాని సేవలను అందిస్తుంది, ఇది విస్తృత పరిధిని మరియు వినియోగాన్ని నిర్ధారిస్తుంది. ప్లాట్ఫారమ్ సురక్షిత చెల్లింపు ఇంటిగ్రేషన్ సిస్టమ్ను కూడా కలిగి ఉంది, వినియోగదారులు సుపరిచితమైన వాట్సాప్ ఇంటర్ఫేస్లో ఫైల్ చేయడం నుండి చెల్లింపు వరకు మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి అనుమతిస్తుంది. డేటా సేకరణ ప్రక్రియను క్రమబద్ధీకరించడం ద్వారా వినియోగదారులు చిత్రాలు, ఆడియో మరియు టెక్స్ట్ ద్వారా అవసరమైన సమాచారాన్ని సులభంగా పొందవచ్చు మరియు సబ్మిట్ చేయవచ్చు. ఏఐ బాట్ అధునాతన భాషా నమూనాల ద్వారా శక్తిని పొందుతుంది, అలాగే తక్షణ సహాయాన్ని అందిస్తుంది, ఈ ప్రక్రియ యొక్క ప్రతి దశలోనూ వినియోగదారులకు మార్గనిర్దేశం చేస్తుంది. అంతేకాకుండా, ఏఐ-ఆధారిత సిస్టమ్ స్వయంచాలకంగా ప్రతి వినియోగదారుకు అత్యంత ప్రయోజనకరమైన పన్ను విధానాన్ని ఎంచుకుంటుంది, సంభావ్య పొదుపులను పెంచుతుంది. ముఖ్యంగా డ్రైవర్లు, డెలివరీ ఎగ్జిక్యూటివ్లు, హోమ్ సర్వీస్ ప్రొవైడర్లు మొదలైనటువంటి బ్లూ-కాలర్ కార్మికులు ఈ సేవ నుండి ప్రయోజనం పొందుతారు. అర్చిత్ గుప్తా, వాట్సాప్ యొక్క పరిచయాన్ని మరియు విస్తృతమైన వినియోగాన్ని ఉపయోగించడం ద్వారా పన్ను దాఖలును గతంలో కంటే మరింత ప్రాప్యతతో వినియోగదారు-స్నేహపూర్వకంగా చేస్తోంది. క్లియర్ టాక్స్ వ్యవస్థాపకుడు, సిఈఓ అర్చిత్ గుప్తా, మాట్లాడుతూ "మా వాట్సాప్ సొల్యూషన్ భారతదేశంలోని శ్రామిక శక్తిని దీర్ఘకాలంగా వేధిస్తున్న పన్ను సమ్మతిలో ఒక క్లిష్టమైన అంతరాన్ని పరిష్కరిస్తుంది. మేము పన్ను దాఖలును సరళీకృతం చేయడమే కాదు, ఆర్థిక సాధికారతను ప్రజాస్వామ్యం చేస్తున్నాము.

### భారత పారా ఆర్చర్
## శీతల్ దేవితో కలిసి తనిష్క్ భాగస్వామ్యం




దేశంలోని ప్రముఖ ఫైన్ జ్యువెలరీ బ్రాండ్లలో ఒకటైన తనిష్క్ ద్వారా మియా, "దేఖ్నా హై తో ఖేల్ దేఖో" పేరుతో తన తాజా ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఈ స్ఫూర్తిదాయకమైన ప్రచారంలో అనూహ్యంగా ప్రతిభావంతులైన అర్జున అవార్డు గ్రహీత మరియు ప్రపంచ నం. 1 మహిళా పారా-ఆర్చర్, శీతల్ దేవి, ఆమె అసమానమైన నైపుణ్యాలు, అసమానమైన స్పిరిట్ మరియు ఆమె క్రీడ పట్ల మక్కువ చూపుతున్నారు. తన శక్తివంతమైన దృక్పథం ద్వారా, మియా ప్రతి ఒక్కరినీ వారి స్వంత సామర్థ్యాలను గుర్తించడానికి, వారి అభిరుచులను అహంకారంతో కొనసాగించడానికి మరియు వారి బలాన్ని ప్రదర్శించడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. మియా యొక్క కల్చర్ కోడ్ వారి ప్రచారాలలో అసాధారణమైన మరియు నిజమైన మహిళలను కలిగి ఉన్న కథలు మరియు విభిన్న కథనాలను రూపొందించడానికి బ్రాండ్ను నడిపించింది, ఇందులో అథ్లెట్లు, మామ్-బ్లాగర్లు, బాడీ-పాజిటివిటీ ఇన్ఫ్లుయెన్సర్లు, లింగ స్పెక్ట్రమ్లోని వ్యక్తులు, డౌన్స్ సిండ్రోమ్ ఉన్నవారు మరియు మరెన్నో ఉన్నాయి. శీతల్ దేవి ఫీచర్ చేసిన తాజా ప్రచారం, పారా అథ్లెట్తో కలిసి పని చేస్తున్న మొదటి జ్యువెలరీ బ్రాండ్ కావడం ద్వారా విభిన్న ప్రతిభావంతులు మరియు కథనాలను జరుపుకోవడంలో బ్రాండ్ నిబద్ధతను బలపరుస్తుంది. హృదయాన్ని కదిలించే ఈ ప్రచారంలో, మియా శీతల్ దేవి యొక్క ప్రయాణాన్ని ఉద్వేగభరితంగా చిత్రీకరిస్తుంది, ఇది ఆసక్తికరమైన చూపులు, నిర్మొహమాటమైన చూపులు మరియు ఆమె వైపు చూస్తున్న వ్యక్తుల నుండి విస్మయ భావనతో ప్రారంభమవుతుంది. ఒక ట్విస్ట్తో, తదేకంగా చూస్తున్న వ్యక్తి శీతల్ దేవి అని వెల్లడైంది, ప్రజలు తరచుగా స్పష్టమైన కారణాల కోసం తదేకంగా చూస్తున్నప్పటికీ, ఆమె సాధించిన విజయాలే ఆమెను నిజంగా ప్రకాశించేలా చేశాయనే ప్రభావవంతమైన సందేశాన్ని తెలియజేస్తుంది. ఈ చిత్రం విలువిద్యలో ఆమె అసాధారణ ప్రతిభను హైలైట్ చేస్తుంది, ఆమె నైపుణ్యాలు మరియు ఆమె ఆటపై దృష్టి పెట్టాలని ప్రేక్షకులను కోరింది: "దేఖ్నా హై తో మేరా ఖేల్ దేఖో." ఆమె గురిపెట్టి బాణం వేయడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఆమె పాదాలకు అనుకూలమైన చెడు కన్ను చీలమండ ఆమె ప్రతిభను కోరుకునే రక్షణను సూచిస్తుంది. శీతల్ యొక్క అభ్యర్థన మేరకు మియాచే రూపొందించబడిన ఈ చీలమండ ఆమె అమూల్యమైన పాదాలకు సంరక్షకునిగా పనిచేస్తుంది, ఆమె ప్రయాణంలో ఆమె అంకితభావం మరియు నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. శక్తివంతమైన విజువల్స్ మరియు హృదయపూర్వక కథనం ద్వారా, చలనచిత్రం ప్రశంసలు మరియు గౌరవాన్ని రేకెత్తిస్తుంది, ప్రదర్శనలకు అతీతంగా చూడడానికి మరియు ప్రతిభను మరియు ఆశయాన్ని జరుపుకోవడానికి ప్రేక్షకులను ప్రోత్సహిస్తుంది. ఈ కథనం 'స్టార్ ఇన్ యు' పట్ల మియా ఎంత గర్వంగా విశ్వసిస్తుందో, శాశ్వతమైన భావోద్వేగ ప్రభావాన్ని చూపుతుంది.

# ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌వి అన్నీ గొప్పలే -కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ రంగంపై చర్చ కొనసాగుతోంది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్ ఇచ్చామని గొప్పలు చెప్పారన్నారు. అసలు రైతులకు ఉచితంగా విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు సభకు రావడం లేదు? సభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నేత హోదా ఎందుకు? కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలి అని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారని విమర్శించారు. విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయని ఎమ్మెల్యే అడిగారు. విద్యుత్ అవకతవకలపై కమిషన్ దర్యాప్తు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టిసిందని.. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంతడ్డిపై జగదీశ్వర్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదన్నారు. యాదాద్రి పవర్‌ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పానని అన్నారు. పవర్‌ప్లాంట్ పూర్తికి అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలన్నారు. డబ్బులు పోయినా పవర్‌ప్లాంట్ పూర్తికాలేదన్నారు. రామగుండంలో పవర్‌ప్లాంట్ ఏర్పాటు విభజన చట్టంలో ఉందన్నారు. రామగుండం కాదని యాదాద్రిలో ఎందుకు కట్టారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ రాజులా ప్రవర్తించారని... నన్ను ప్రశ్నించేది ఎవరు అనే అహంతో కేసీఆర్ ప్రవర్తించారని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాలు ఉంటేనే కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటారన్నారు.యాదాద్రి ప్రాజెక్టులో పాత మోటార్లను ఉపయోగించారని తెలిపారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కూడా నామినేటెడ్ విధానంలో ఇచ్చారన్నారు. ప్రాజెక్ట్ అంచనాలను ఇష్టానుసారంగా పెంచారన్నారు. బీహెచ్ఈఎల్కు రూ.20 వేల కోట్ల పనులు నామినేటెడ్ పద్ధతిన ఇచ్చారన్నారు. బొగ్గు అందుబాటులో ఉన్నచోట పవర్ ప్రాజెక్ట్ పెట్టాల్సి ఉందన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో దామరచర్ల దగ్గర థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి చౌకగా విద్యుత్ తెచ్చుకోవచ్చని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు

# విద్యుత్ కొనుగోళ్లపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్

- తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం
- ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ఏర్పాటు సమయంలో ఉత్పత్తి చేసే సంస్థలు
- కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్ళడంతో తీవ్ర సంక్షోభం
- కేసీఆర్ అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం
- జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన
- జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా
- కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజూ వాడీవేడిగా కొనసాగుతున్నాయి. శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆర్లెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉంది. ఈ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. సత్య హరిచంద్రుడి వంశంలో వుట్టాం. ఆయన తర్వాత కేసీఆర్ అన్నట్లు.. విద్యుత్ కొనుగోళ్ల మీద విచారణ అడిగారు. ప్రభుత్వం ఆమోదించింది. జస్టిస్ నర్సింహారెడ్డిని నియమించడం జరిగింది. మాజీ సీఎం, మాజీ మంత్రులను విచారణకు వచ్చి వాదనని వినిపించే ప్రయత్నం చేశారు. సుప్రీం కోర్టు కమిషన్ కొనసాగించల్సిందే అని.. చైర్మన్ను మార్చండి అని సూచించింది. ఇవ్వాళ సాయంత్రం విద్యుత్ కమిషన్ కొత్త చైర్మన్ను నియమిస్తాం అని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం జరిగిందన్నారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ ఏర్పాటు సమయంలో ఉత్పత్తి చేసే సంస్థలు కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్ళడంతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొందన్నారు. మాజీ సీఎం అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటుంది అని చెప్పారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన జరగాలని అలా అయితే తెలంగాణ ఇబ్బంది ఉండదు అని చెప్పారన్నారు. విభజన చట్టంలో, బిల్లులో లేని.. స్పీకింగ్ ఆర్డర్ జైపాల్ రెడ్డి విద్యుత్కు సంబంధించిన ఇప్పించడం జరిగిందన్నారు. జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా ఇప్పించారన్నారు. ఇక్కడ ఉన్న పికుడుగాడు ఇవ్వడు అది చేయలేదు అని విమర్శించారు. కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని...తాను తెలుగు దేశంలో ఉన్నప్పుడు వాస్తవాలను వివరించడం జరిగిందన్నారు. మార్షల్తో తనను బయట పడేయించారని ఆనాటి విషయాలను గుర్తుచేశారు. తెలంగాణను విద్యుత్ సంక్షోభం నుంచి జైపాల్ రెడ్డి, సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ బయట పడేశారన్నారు. ఏడు వేల యూనిట్ల ఉత్పత్తి నుంచి 19 వేల ఉత్పత్తి చేశామని సిగ్గు లేకుండా చెబుతున్నారన్నారు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేస్తే.. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా ఏర్పాటు జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రభుత్వం ఒప్పందాలు జరిగితే కమిషన్లు ఎలా వస్తాయి అంటున్నారన్నారు. ఎక్కడ నొక్కారు.. ఎక్కడ పొక్కారు అనేది తెలుసన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. తెలివితో డైరెక్టా బీహెచ్ఈఎల్కు కాంట్రాక్టు ఇచ్చారన్నారు. విచారణకు ఇస్తే.. ఎందుకు గుండెలు గుద్దుకుంటున్నారు.. బాధపడుతున్నారని ప్రశ్నించారు. సివిల్ కాంట్రాక్టులు అన్ని వీళ్ళ బినామీలకు ఇచ్చారని విమర్శించారు. కంకర నుంచి సెక్యూరిటీ గార్డుల వరకు.. వీళ్ళ సంబంధీకులకు కట్టబెట్టారని ఆరోపించారు. 2400 మెగా వట్ల విద్యుత్కు టెండర్లు పిలుస్తే.. బీహెచ్ఈఎల్ ఇతర కంపెనీలు పాల్గొన్నాయన్నారు. అదే తేదీ జార్ఖండ్లో 18 శాతం తక్కువకు 2400 వందల మెగా వాట్ల ఉత్పత్తికి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రాష్ట్రాన్ని ఎలా దోచుకోవచ్చు.. అనేది వాళ్ళు, వాళ్ళ గురువు చేసి చూపెట్టారన్నారు. సబ్ క్రిటికల్లో విద్యుత్ తక్కువ.. బూడిద ఎక్కువ వస్తుందన్నారు. సూపర్ క్రిటికల్లో విద్యుత్ ఎక్కువ.. బూడిద తక్కువ వస్తుంది అని మన్మోహన్ సింగ్ పక్కాగా చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పేర్కొన్నారు.

# ఆత్మరక్షణలో పాలకపక్షం

- అందుకే.. అబద్దాలు మాట్లాడుతున్న రేవంత్
- ఎమ్మెల్యే హరీష్ రావు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః : పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా.. సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు పేర్కొన్నారు. సభా నాయకుడు ఇతర సభ్యులకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ప్రాంగణంలో హరీశ్రావు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారు. ఈ అంశంపై మేము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చాము. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ఇస్తాం. నేను వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ ఒప్పుకోలేదు అంటే ఆ సందర్భంలో ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారు అని హరీశ్రావు తెలిపారు. పోతిరెడ్డిపాడుపై వైఎస్ హయాంలో మేము పదవుల కోసం పెదవులు మూసుకున్నాం అని రేవంత్ మాపై ఆరోపణలు చేశారు. పోతిరెడ్డిపాడుపై జీవో రాకముందే మేము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగాము. మేము రాజీనామా చేయడానికి పోతిరెడ్డి పాడు సహా అనేక అంశాలు కారణం. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారు అని హరీశ్రావు పేర్కొన్నారు.

ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు.. ఇప్పుడేం చేస్తున్నారు..? కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఆర్ఎస్ ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారు.. ఇప్పుడేం చేస్తున్నారు.. అన్నీ ద్వంద్వ ప్రమాణాలే. రేవంత్ ఇప్పటికే మూడు సార్లు అబద్దపు అంశాలతో సభను తప్పుదోవ పట్టించారు. మీడియా కూడా రేవంత్ అబద్దాలను ఎండగట్టాలి. రుణమాఫీపై రేవంత్ది గోబెల్స్ ప్రచారం. రూ. 31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని చెప్పి చివరకు రూ. 25 వేల కోట్లే బడ్జెట్లో పెట్టారని హరీశ్రావు గుర్తు చేశారు.

# కేసీఆర్ హయాంలోని సమాచారం వివరాలు తొలగించారు: కేటీఆర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ప్రభుత్వ వెబ్సైట్లు, డిజిటల్ విధ్వంసంపై ఎక్స్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. తక్షణమే జోక్యం చేసుకోవాలని సీఎస్ శాంతికుమారిని కోరారు. కేసీఆర్ హయాంలోని సమాచారం, వివరాలు తొలగించారని ఆరోపించారు. గత ప్రభుత్వ సమాచారం, వివరాలు రాష్ట్ర ప్రజల ఆస్తి అని తెలిపారు. భావితరాల కోసం ఈ డిజిటల్ సంపదను రక్షించాలని కోరారు. తగిన చర్యలు తీసుకోకుంటే న్యాయపరంగా ముందుకెళ్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు అరవిందం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఏపీలో ఎంత బలంగా ఉందో చెప్పలేం కానీ.. తెలంగాణలో మాత్రం టీడీపీ ప్రజల గుండెల్లో ఉందని అంటారు. దీనికి ఓ కారణం ఉంది. తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభాకు గుర్తింపును, పదవులను ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే. ఎన్టీఆర్ తెలుగుదేశం స్థాపించి సీఎం అయ్యాకే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. దీంతో తెలంగాణలో బీసీలు తెలుగుదేశానికి ఎప్పటికీ అభిమానులుగానే ఉంటారు. జీహెచ్ఎంసీ సహా ఏ ఎన్నికల్లోనూ విస్మరించలేని పాత్ర టీడీపీది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా తెలంగాణలో టీడీపీకి బలం ఉందనేలా 2014, 2018 ఎన్నికల ఫలితాలు వచ్చాయి. అయితే, బీఆర్ఎస్ అనుసరించిన విధానాలతో క్రమంగా ఆ పార్టీ నాయకులను కోల్పోయింది. మరీ ముఖ్యంగా 2018 తర్వాత. అప్పటినుంచి తెలంగాణలో టీడీపీ ఎన్నికలకు దూరంగా ఉంటోంది. అయితే, ఇటీవల ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి ఘన విజయం సాధించడంతో తెలంగాణ తెలుగుదేశం పార్టీకి జీవం వచ్చింది. అంతేగాక.. ఇటీవల తెలంగాణ పర్యటనలో టీడీపీకి పూర్వ వైభవం తెస్తానని చంద్రబాబు ప్రకటించారు. దీంతో చంద్రబాబు కుమారుడు లోకేష్ సతీమణి బ్రాహ్మణికి తెలంగాణ టీడీపీ పగ్గాలు అప్పగిస్తారని జోరుగా ఊహాగానాలు వినిపించాయి. దీనికి చంద్రబాబు, లోకేష్, బ్రాహ్మణి తండ్రి బాలక్రిష్ణ లూ లు ఆమోదం తెలిపారన్న కథనాలు వచ్చాయి. కానీ, ఇవేమీకాకుండా వేరొక నాయకుడికి తెలంగాణ టీడీపీ పగ్గాలు దక్కనున్నాయి. బీసీ నేత.. టీడీపీకి వీర విధేయుడు.. నాగం జనార్దన్ రెడ్డి నుంచి దేవేందర్ గౌడ్ వరకు తెలంగాణ టీడీపీలో ఎందరో నాయకులు వెళ్లిపోయారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా ఇలాంటివారు ఎందరో. ఆఖరికి రావుల చంద్రశేఖర్ రెడ్డి కూడా ఇటీవల ఎన్నికల ముంగిట పార్టీ మారారు. కానీ, ఒక్క నాయకుడు మాత్రం పెద్ద పదవులు అనుభవించకున్నా టీడీపీని అన్ని కాలాల్లోనూ అంటిపెట్టుకుని ఉన్నారు. ఆయనే.. అరవింద్ కుమార్ గౌడ్. ఇప్పుడు ఆ విధేయతకు బహుమానం దక్కనుంది. తెలంగాణ టీడీపీ అధ్యక్షుడిగా బీసీ సామాజికవర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ కు పగ్గాలు అప్పగించాలని చంద్రబాబు నిర్ణయించినట్లు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం అమరావతిలో తనను కలిసిన అరవింద్ కు సూచనప్రాయంగా అంగీకారం తెలిపినట్లు సమాచారం. అరవింద్ కుమార్ గౌడ్ ప్రస్తుతం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు. ఆయన ఎవరో కాదు.. ఉమ్మడి ఏపీలో హోం మంత్రిగా పనిచేసిన తూళ్ల దేవేందర్ గౌడ్ కు స్వయానా మేనల్లుడు. అరవింద్ గతంలో అసిఫ్ నగర్ అసెంబ్లీ స్థానికి పోటీ చేసి ఓడిపోయారు. తెలంగాణలో టీడీపీని అందరూ వీడినా అరవింద్ మాత్రం చెక్కుచెదరకుండా ఉన్నారు. తెలంగాణలో టీడీపీకి ఉన్న మరో మంచి నాయకుడు నన్నూరి నర్సిరెడ్డి. తనదైన శైలిలో అనర్గళంగా మాట్లాడే నర్సిరెడ్డి టీడీపీకి ఏపీ ఎన్నికల్లో ప్రచారం చేశారు. మహానాడులోనూ ఆయన ప్రసంగాలకు విపరీతమైన స్పందన ఉంటుంది. నన్నూరితో పాటు మరొకరికి టీటీడీ బోర్డు సభ్యులుగా అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. టీటీడీపీ మాజీ అధ్యక్షుడు బక్కని నర్సింహులు, మాజీ మంత్రి కాట్రగడ్డ ప్రసూన, కూకట్ పల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన నందమూరి సుహాసినిలకూ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. ఏపీలో అధికారంలోకి రావడం తెలంగాణ టీడీపీకి మంచి రోజులను తెచ్చింది.

# ఎన్టీపీసీ పవర్ అక్కర్లేదా?

## కాంగ్రెస్ సర్కార్ అలసత్వానికి ప్రజలెందుకు నష్టపోవాలి? : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా.. రాష్ట్రప్రజలకు వీలైనంత ఎక్కువ విద్యుత్ను అందుబాటులో ఉంచాలనుకున్న కేంద్ర ప్రయత్నాలకు.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రామగుండంలో ప్రతిపాదిత మరో 2400 మెగావాట్ల పవర్ ప్లాంట్ల పీపీఏ పై రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని ఇది తగదంటూ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్ వేరే రాష్ట్రాలకు పోతే.. తెలంగాణకు తీవ్ర నష్టమని.. సర్కారు అలసత్వానికి.. ప్రజలెందుకు నష్టపోవాలి? అంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు కిషన్ రెడ్డి ఆదివారం ప్రకటన విడుదల చేశారు.

దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా.. ఉత్పత్తి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా.. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా రామగుండంలో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టునకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే.. ఇందులో భాగంగా.. మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.10,598.98 కోట్లతో చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో.. మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ను 3 అక్టోబర్ 2023నాడు, రెండో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ను 4 మార్చ్ 2024నాడు ప్రధాని నరేంద్రమోదీ జాతికి అంకితం చేశారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్ లో 85% విద్యుత్ ను తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారు. ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టులో మిగిలిన 2400 మెగావాట్ల ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా ప్రారంభించుకుని.. రాష్ట్రంలో విద్యుత్ భద్రత కల్పించాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకు గానూ ఎన్టీపీసీ తో.. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ కొనుగోలు ఒప్పందం పీపీఏ చేసుకోవాల్సి ఉంటుంది. దీని తర్వాతే ప్లాంట్ల ఏర్పాటుకు, తగినంత బొగ్గు అందుబాటులో ఉంచుకోవడం మొదలైన అంశాలపై ఎన్టీపీసీ పని ప్రారంభిస్తుంది. ఒకవైపు, దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో..ఎన్టీపీపీ-2 ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యుదుత్పత్తి పెంచాలనేది కేంద్ర ప్రభుత్వం ఆలోచన. దీనికి అనుగుణంగానే..పీపీఏ విషయంలో త్వరగా స్పందించి సహకరించాలని.. రాష్ట్ర ప్రభుత్వానికి 4సార్లు లేఖలు రాసినా స్పందన రాలేదు. 5 అక్టోబర్, 2023 నాడు, 9 జనవరి, 2024 నాడు, 29 జనవరి, 2024 నాడు.. ఆ తర్వాత మొన్న 29 ఏప్రిల్, 2024 నాడు లేఖలు రాస్తే.. వీటికి ట్రాన్స్కో నుంచి సమాధానం లభించలేదు. ఇన్నిసార్లు లేఖలు రాసినా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని పక్షంలో.. దీన్ని రాష్ట్ర ప్రభుత్వానికి రామగుండంలో కేంద్రం నిర్మించనున్న ఎన్టీపీపీ-2 ప్రాజెక్టునుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి లేదన్నట్లుగానే భావించాల్సి వస్తుందని ఎన్టీపీసీ లేఖలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వానికి ఆసక్తి లేని పక్షంలో.. దీన్ని దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు అనుమతి ఉంటుందన్నది ఎన్టీపీసీ రాసిన లేఖల సారాంశం. 30 మే 2024 నాడు దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. మార్చి 2024లో తెలంగాణలో గరిష్ఠంగా (పీక్ పవర్ డిమాండ్) 15.6 గిగావాట్ల డిమాండ్ ఎదురైంది.

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం.. 2030 నాటికి తెలంగాణలో పీక్ పవర్ డిమాండ్ ఇప్పుడున్న దానికి రెట్టింపు కానుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. పెరుగుతున్న పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్ ను అందించేందుకు.. రెండోదశ ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ (2400 మెగావాట్లు)ను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం అత్యంత అవసరముంది. తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ పై తొలి హక్కు తెలంగాణ ప్రజలదే. కేంద్రం అన్నిరకాలుగా సహకరిస్తున్నా.. దీన్ని అందుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమవుతోందనేది మరోసారి నిరూపితమైంది. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం..ఎన్టీపీసీ రాస్తున్న లేఖలపై స్పందించి.. పీపీఏ సుకుంటే అంది రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడినట్లు అవుతుంది. దీన్ని వెంటనే తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని సానుకూల చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. అంటూ కిషన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు

# రాష్ట్ర బడ్జెట్ దివాళకోరు బడ్జెట్

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ దివాళకోరు బడ్జెట్ అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. సోమవారం రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గత పదేళ్లుగా, ప్రవేశ పెట్టినపుడు "పేపర్ పులి లాగా తీరా ఆర్థిక సంవత్సరాంతంలో లెక్క తీస్తే పిల్లి లాగా మ్యావ్ మంటోందన్నారు. 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అప్పులు పెంచే బడ్జెట్, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సోషియో ఎకనామిక్ ఔట్ లుక్ డాక్యుమెంట్ వివరాల ప్రకారం 2023 -24 ఆర్థిక సంవత్సరం వరకు తెలంగాణ ప్రజల తలసరి అప్పు 1,76,000 కోట్లు ఉన్నారు. ఈ సంవత్సరం 2024-25 బడ్జెట్ లో బడ్జెట్ అప్పులు 70,000 కొట్లుగా తెలంగాణ ప్రభుత్వం చూపించిందన్నారు. బడ్జెటేతర అప్పులు , పన్నేతర ఆదాయం లో భాగంగా వచ్చే ఆస్తుల తనఖా అప్పులతో కలుపుకుంటే ఇంకో 30,000 కోట్లు అప్పులు తీసుకుంటున్నారు.ప్రభుత్వం ఈ బడ్జెట్ లో పొందుపరిచిన లెక్కల ప్రకారం 1,00,000 లక్ష కోట్ల అప్పు చేయబోతున్నారు. మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అనేక అవకతవకలకు పాల్పడి వేల కోట్ల రుణాలు పొందే ప్రయత్నం చేస్తున్నట్టుగా మొన్న కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ మీడియా కు తెలపడం జరిగింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని వేల కోట్ల రూపాయల అప్పు చేయనుందన్నారు. ఈ లెక్కన సంవత్సరం తిరిగే సరికి తెలంగాణ ప్రజల తలసరి అప్పు 2 ,00,000 దాటిపోతుందన్నారు. ఇక ఆదాయం విషయానికి వస్తే ఆదాయం వచ్చే మార్గాల్లో కేంద్రం నుంచి వచ్చే సొమ్ము , అప్పులు మినహాయిస్తే పన్నుల ఆదాయం గత సంవత్సరం కంటే 27,000 వేల కోట్లు పెంచి చూపించారు. అంటే లిక్కర్ ధరలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, కరెంట్ చార్జీలు, బస్ చార్జీలు పెంచి జనం నడ్డి విరుస్తారా...? పన్నేతర ఆదాయం 35,208 కోట్లు చూపించారు.

# జీఎస్టీ స్కామ్‌పై అసెంబ్లీలో చర్చ

# అరెస్టు ఖాయమా?

- మాజీ సీఎస్ సోమేష్కు ఇప్పటికే నోటీసులు జారీ
- వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం
- మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తింపు
- ఈ కేసులో మరికొంత మందికి నోటీసులు జారీ చేయనున్న సీసీఎస్ పోలీసులు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కమర్షియల్ ట్యాక్స్ స్కామ్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్లైన్లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్వేర్లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ అయ్యింది.

ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదావు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ది పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్వేర్లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120 ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు

# తెలంగాణలో రెండో విడత

# రైతు రుణమాఫీ

- నేటి నుంచి రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది కూడా. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటి మొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. రేపే(మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.



# అన్నార్తుల పాలిట అన్నపూర్ణ

## ఎందరి ఆకలినో తీర్చిన డొక్కా సీతమ్మ

## మధ్యాహ్న భోజనపథకానికి ఆ మహనీయురాలి పేరు

**ఆహారాన్ని ఇచ్చి మానవత్వానికి అర్థం చెప్పిన మహిళ సీతమ్మగారు. ఇంత తక్కువ సమయంలో ఆమె కీర్తి భారతదేశమంతటా వ్యాపించడమే కాకుండా ఆంధ్ర దేశ కీర్తిని ఇంగ్లండ్‌కు చాటిన మహా ఇల్లాలు సీతమ్మ. అన్నం పెట్టేటప్పుడు ఆమె చూపే మాతృప్రేమ మరువలేనిది. మాతృప్రేమను జీవితాంతం చాటిన గొప్ప మహిళ. అన్నదానం కంటే గొప్ప దానం లేదని చెప్పడమే కాకుండా కుల, కుల, మత వివక్ష చూపకుండా నిస్వార్థంగా మాతృప్రేమను అందరికీ పంచిన 'అపర అన్నపూర్ణమ్మ' మన డొక్కా సీతమ్మ!**
**ఆమె జీవిత చరిత్రను గురించి నేటి తరానికి తెలియచేయటం, ఆమె చేసిన నిస్స్వార్ధ సేవలను గుర్తుచేసి, ఆమె చరిత్ర నుండి స్ఫూర్తివంతులను చేయటమే కాదు ఆ మహనీయురాలి పేరును ఏపి సర్కారు మద్యాహ్నం భోజన పథకానికి పెట్టడం నిజంగా మనం ఇచ్చుకునే ఘనమైన నివాళి!**

***అన్నపూర్ణ దేవి అంటే ఎలా ఉంటుందో తెలియదు కానీ.. అన్నపూర్ణ దేవీ అంటే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డొక్క సీతమ్మ అని వింటూనే ఉన్నాం. అర్ధరాత్రి రెండుగంటల సమయంలో వర్షంలోతడిసిన వ్యక్తి "అమ్మా సీతమ్మ తల్లి .. ఆకలేస్తుందమ్మా" అని పిలవగానే ఎంతో ఆప్యాయంగా వంటచేసి అన్నం పెట్టి ,దుప్పటి ,వస్త్రాలు ఇవ్వగలిగిన ఔదార్యవతి డొక్కాసీతమ్మ తల్లి. ఆంధ్రుల కీర్తిని ఇంగ్లండు వరకు వ్యాపింపజేసిన మహా ఇల్లాలు సీతమ్మ . అన్నం పెట్టేటప్పుడు ఆమె చూపే మాతృప్రేమ మరువరానిది. నేటి తరానికి ఆమె గొప్పదనం గురించి తెలియజేద్దాం..***

తూర్పు గోదావరి జిల్లాలో డొక్కా సీతమ్మ గారు అని ఒక మహాతల్లి ఉండేవారు. ఆవిడ పేరు మీద ఆక్విడెక్ట్ కూడా కట్టారు. ఆవిడ గొప్ప నిరతాన్నదాత. వచ్చిన వాళ్లకి లేదనకుండా అన్నం పెట్టేవారు. డొక్కా సీతమ్మ తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రాపురం తాలుకా , మండపేట గ్రామంలో 1841, అక్టోబరు రెండోవారంలో జన్మించారు. ఈమె తండ్రి అనుపిండి భవానీశంకరం, తల్లి నరసమ్మ గార్లు. సీతమ్మ గారి తండ్రి శంకరం గారిని గ్రామస్తులు 'బువ్వన్న' గారనే పేరుతో పిలుస్తుండేవారు. దానికి కారణం ఆయన అడిగిన వారందరికీ 'బువ్వ'(అన్నం) పెట్టటమే! అటువంటి తండ్రికి కూతురిగా జన్మించిన సీతమ్మ గారు అన్నార్తుల ఆకలిని తీర్చిన మహా ఇల్లాలు. విద్యావాసనలు లేని లేని సాధారణ గృహిణి ఆమె. బాల్యంలో సీతమ్మకి తల్లితండ్రులు కథలు, పాటలు, పద్యాలు అన్నింటినీ నేర్పారు. సీతమ్మ బాల్యంలోనే ఆమె తల్లి నరసమ్మ మరణిస్తే, ఇంటిని చక్కదిద్దే భారం సీతమ్మ గారి మీద పడింది. దానిని ఒక పవిత్రమైన బాధ్యతగా ఆమె స్వీకరించారు.

**లంకల గన్నవరంకి కోడలుగా అడుగు** : గోదావరినదీ పరీవాహక ప్రాంతంలోని కొన్ని గ్రామాలను లంక గ్రామాలని అంటారు. అటువంటి ఒక లంక గ్రామం లంకగన్నవరం. ఆ గ్రామంలో డొక్కాజోగన్న పంతులనే పెద్ద ధనవంతుడు ఉండేవాడు. ఆయన ధనవంతుడే కాకుండా పెద్ద రైతు కూడా. వీటన్నిటినీ మించి మంచి వేదపండితుడు. బువ్వన్నగారు సీతమ్మను డొక్కా జోగన్న గారికిచ్చి అతి వైభవంగా వివాహాన్ని జరిపించారు. సీతమ్మ అత్తవారింట్లో అడుగు పెట్టగానే ఆమె ఇంటి పేరు 'డొక్కా' గా మారింది. ఆమెలో సహజంగా ఉన్న ఉదారగుణం, దాతృత్వం రోజు రోజుకూ పెరగసాగాయి. జోగన్న, సీతమ్మ గార్ల దాంపత్యం అన్యోన్యమైనది. ఆ పుణ్య దంపతులను చూసి చుట్టుపక్కల గ్రామాల వారందరూ గొప్పగా చెప్పుకునే వారు. ఆప్యాయతా, ఆదరణలకు నిలయంగా వారి ఇంటిని గురించి ఆచుట్టుపక్కల గ్రామస్తులందరూ ఆ రోజుల్లో గొప్పగా చెప్పుకునేవారు. ఏ వేళ అతిధులు వచ్చినా వారికి అన్నపానాదులు లేవని చెప్పకుండా వారికి సకల మర్యాదాలు చెయ్యటం ఒక పవిత్రకార్యంగా ఆ దంపతులు స్వీకరించారు. ఆవిడ ధృతి, దీక్ష ఎంత గోప్పవంటే.. ఆవిడ జీవితంలో ఒకేఒక్కసారి అంతర్వేది లక్ష్మి నరసింహ స్వామి దర్శనానికని బయలుదేరారు. బయలుదేరి, గోదావరి వంతెన వద్ద పల్లకి ఆపారు. ఆవిడ పల్లకిలో కూర్చునారు, బోయీలు అలసిపోయి గట్టు మీద కూర్చున్నారు. అటుగా పి.గన్నవరం వైపు వెళ్ళిపోతున్న ఒక బృందంలో పిల్లలు ఆకలి అని ఏడు-స్తుంటే, పెద్దవాళ్ళు "ఒక్క అరగంట లో గన్నవరం వెళ్లీపోతాం%ౌ% అక్కడ సీతమ్మ మనకు అన్నం పెడతారు" అని మాట్లాడుకోవటం విన్నారు సీతమ్మ . వెంటనే ఆవిడ అంతర్వేది వెళ్ళటం మానేసి, పల్లకి వెనక్కి తిప్పెయ్యండి%ౌ % వీళ్ళకి అన్నం పెట్టాలి అని వెనుకకు వెళ్ళిపోయారు. అంతటి నిరతాన్న దాత ఆవిడ. అచిరకాలంలోనే ఉభయ గోదావరి జిల్లాల్లో.. 'అపర అన్నపూర్ణ' గా శ్రీమతి సీతమ్మ పేరుపొందారు.

నిరంతర అన్నదానంతో ఆఖరికి ఆవిడ పరిస్థితి ఎక్కడికి వెళ్లిపోయిందంటే, అందరికీ పెట్టి పెట్టి, ఆ దంపతులకి తినటానికి ఏమీ లేకుండా పోయింది. ఒకానొకప్పుడు ఆవిడ భర్త "ఎందుకు ఇంకా ఈ అన్నదానం? మనకి కూడా తినటానికి ఏమీ లేదు. వచ్చి ఎవరైనా తలుపుకొడితే సిగ్గేస్తోంది! పెట్టడమా మానవు! ఇంత అన్నం పప్పైనా పెడతావు%ౌ%" అన్నారు. దానికి ఆవిడ "నేను నిస్వార్థముగా పెట్టేటప్పుడు, వచ్చిన వారు తింటున్నప్పుడూ వచ్చినదీ, తింటున్నదీ శ్రీ మహా విష్ణువని నమ్మి పెట్టాను. ఎవరిని నమ్మి నేను పెట్టానో వాడు పెట్టే చేతిని ఎందుకు నరికేస్తాడు? మనకీ వాడే పెడతాడు" అని చెప్పింది. తరువాత ఒక రోజు సాయంకాలం ఇన్నాళ్ళ నుంచీ దున్నుతున్న అదే పొలానికి వెళ్లి సీతమ్మ భర్త గునంతో తవ్వుతున్నారు. గునపానికి ఏదో తగిలి ఖంగుమంది. ఆయన మట్టి తీసి చూస్తే ఒక బిందె కనపడింది. బిందె మూత తీస్తే, దాని నిండా బంగారు నాణాలే. ఆ బంగారు కాసుల రాశులతో మళ్లీ రొజూ కొన్ని వందల మందికి అన్నదానం చేసారు.

ఆశ్చర్యం ఏమిటంటే బ్రిటిష్ చక్రవర్తి తూర్పు గోదావరి జిల్లా కలక్టరుకి డొక్కా సీతమ్మ ఫోటో తీసి పంపించమని ఉత్తరం వ్రాసాడు. దేనికి అంటే "నాకు పట్టాభిషేకం జరిగే సమయంలో ఆవిడకు నమస్కారం పెట్టాలి. కానీ ఆవిడ సముద్రం దాటి రారు కాబట్టి, ఆ సమయములో ఒక సోఫా వేసి, ఆవిడ ఫోటో అందులో పెట్టి, ఆవిడకు నమస్కారం పెట్టి అప్పుడు పట్టాభిషేకం చేసుకుంటా" అని వ్రాసాడు. తూర్పు గోదావరి జిల్లా కలక్టరు ఫోటోగ్రాఫర్ ని తీసుకుని ఆవిడ దగ్గరకు వెళ్తే, "నేను ఈ సన్మానాల కోసం, ఫోటోల కోసం, నమస్కారాల కోసం అన్నదానం చెయ్యలేదు. విష్ణు మూర్తికి అన్నం పెడుతున్నాని పెట్టాను. దీనికి ఫోటోలు పట్టభిషేకాలు ఎందుకు, వద్దు" అన్నారు ఆవిడ. "అమ్మ ఇది బ్రిటిష్ ప్రభువుల ఉత్తరం. మీరు తీయించుకోకపోతే నా ఉద్యోగం తీసేస్తారు" అని ఆ కలెక్టరు చెబితే, "నీ ఉద్యోగం పోతుంది అంటే, తీయించుకుంటా, నువ్వు అన్నం తినాలి" అని తీయించుకున్నారు ఆవిడ. బ్రిటిష్ చక్రవర్తి నిజంగానే ఒక సోఫాలో ఆవిడ ఫోటో పెట్టి, నమస్కరించి, పట్టాభిషేకం చేసుకున్నాడు. ఆవిడకి పంపించిన పత్రం కూడా ఇప్పటికీ ఉంది. ఒక మనిషి నిస్వార్థముగా, ధృతితో, పట్టుదలతో లక్ష్య సిద్ధి కోసం పాటుపడితే, వారు ఎంత ఎత్తుకైనా ఎదుగుతారు, వారిని దైవం కూడా నిరంతరం కాపాడుతారు. డొక్కా సీతమ్మ గారి జీవితమే దీనికి నిదర్శనం.

అన్నదానాన్ని మించిన దానంలేదని చెప్పటమే కాకుండా నిస్వార్థంగా జాతి, కుల, మత విచక్షణ చూపించకుండా అన్నార్తులందరికీ మాతృప్రేమను పంచి జీవితాన్ని చరితార్ధం చేసుకున్న 'అపర అన్నపూర్ణమ్మ'మన డొక్కా సీతమ్మ.. జాతిరత్నం. 1909 ఏప్రియల్ 28న శివైక్యం చెందారు. డొక్కా సీతమ్మ జీవిత చరిత్రను గురించి నేటి తరానికి తెలియచేయటం, ఆమె చేసిన నిస్స్వార్ధ సేవలను గుర్తుచేసి ఆమె చరిత్రనుండి స్ఫూర్తివంతుల ను చేయటమే ఆమహానీయురాలికి మనం ఇవ్వగలిగే ఘనమైన నివాళి!

### డొక్కా సీతమ్మ మధ్నాహ్న భోజనం మెనూ




ఇప్పటి వరకు అమల్లో ఉన్న జగనన్న గోరు ముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్నాహ్న భోజనం పేరు ఖరారు చేసింది. తాజాగా ఈ పథకానికి సంబంధించి రోజు వారి మెనూను ప్రకటించింది. ప్రతీ బడిలోనూ ఈ పథకం కింద అందించే ఆహార పదార్దాలను ఫైనల్ చేసింది.ఏపీ ప్రభుత్వం అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్నాహ్న భోజనం పథకం కింద ప్రతీ రోజు ప్రత్యేకంగా మెనూను సిద్దం చేసింది. దీని ప్రకారం ప్రతీ సోమవారం కూరగాయల పులావ్, కోడిగుడ్డు కూర, వేరుశనగ – బెల్లం చిక్కి అందించాలని నిర్ణయించారు. మంగళవారం పులిహొర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. బుధవారం కూరగాయల అన్నం, ఆలూ కూర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ చిక్కి ఇవ్వనున్నారు. గురువారం సాంబార్ బాత్, లెమన్ రైస్, టమోట పచ్చడి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతీ శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ – బెల్లం చిక్కి మెనూలో చేర్చారు. ఇక..శనివారం మాత్రం ఆకుకూర అన్నం, పప్పుచార, రాగిజావ, స్వీట్ పొంగల్ తో కూడిన భోజనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఇదే సమయంలో ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులకు ప్రభుత్వం కొన్ని కీలక సూచనలు చేసింది. శుభ్రమైన వాతావరణంలో వంట చేయటంతో పాటుగా విద్యార్థులకు నిర్వహణలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వంటి నిర్వాహకులు యూనిఫాం తప్పనిసరిగా ధరించాలని ప్రభుత్వం సూచించింది.

# వెనిజులా అధ్యక్షుడిగా మళ్లీ నికోసల్ మడురో

వెనిజులా అధ్యక్షుడిగా నికోసల్ మదురో మరోసారి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. ఈవిషయాన్ని ఆ దేశ నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ అధిపతి ఎల్విస్ అమోరోసో ప్రకటించారు. వెనిజులాలో ఆదివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురో గెలుపొందారు. వేతనాల్లో కోత, ఆకలికేకలు, వలసలు, చమురు పరిశ్రమలో సంక్షోభం వంటి సమస్యలతో కునారిల్లుతున్న వెనెజువెలాలో మొత్తం ఓటర్లు దాదాపు 1.70 కోట్లు. మదురోకు 51.2 శాతం ఓట్లు రాగా.. ప్రతిపక్ష అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్కు 44.2 శాతం ఓట్లు వచ్చినట్టు నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ హెడ్ ఎల్విస్ అమోరోసో వెల్లడించారు. 80 శాతం పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్ల ఆధారంగా ఈ ఫలితాలు వెలువడినట్టు తెలిపారు. దీంతో మధురో మరోసారి వెనిజులా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఈ ఫలితాలపై ప్రతిపక్ష నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. దీనిని న్యాయస్థానంలో సవాల్ చేయనున్నట్టు తెలిపాయి. అంతకుముందు వెలువడిన ఎగ్జిట్ పోల్ ఫలితాలన్నీ గోంజాలెజ్ గెలుస్తాయని వెల్లడించాయి. దీంతో ప్రతిపక్ష నేతలు సంబురాలు చేసుకున్నారు. అయితే ఫలితాలు వెలువడిన వెంటనే విపక్షాలు ఆశ్చర్యానికి గురయ్యాయి. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించాయి.


**గట్టి పోటీ ఎదుర్కొన్న మదురో**

ఈ ఎన్నికల్లో ఉమ్మడి ప్రతిపక్షం నుంచి మదురోకు గట్టి పోటీ ఎదురైంది. గొంజాలెజ్ నేతృత్వంలోని ప్రతిపక్షం మదురోపై ఎన్నికల్లో పోటీ చేసింది. వెనిజులాలో ఆర్థిక సంక్షోభం కారణంగా దాదాపు 7 మిలియన్ల మంది ఆ దేశాన్ని వదిలి ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. ప్రజా వ్యతిరేకతను మదురో కూడగట్టుకొన్నట్లు ప్రతిపక్షాలు చెబుతున్నాయి. బరిలో ఎనిమిది మంది అభ్యర్థులున్నా మదురో, గొంజాలెజ్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరిస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు హామీ ఇచ్చాయి. ఎన్నికల ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్లో మదురోపై గోంజాలెజ్కు స్పష్టమైన ఆధిక్యం లభించింది. అధికారిక సోషలిస్టు పీఎస్యూవీ పార్టీని మార్చాలని తాము భావిస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు. ఎన్నికల ముందు జరిగిన ఒపీనియన్ పోల్స్లో మదురోపై గోంజాలెజ్కు స్పష్టమైన ఆధిక్యం లభించింది. అధికారిక సోషలిస్టు పీఎస్యూవీ పార్టీని మార్చాలని తాము భావిస్తున్నట్లు స్పష్టంగా చెప్పారు. అయితే గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న నికోలస్ మదురోను మాత్రం ఓడించలేకపోవడం గమనార్హం.

ఈ ఎన్నికల కౌంటింగ్లో భారీగా అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఫలితాలను నికోలస్ న్యాయస్థానంలో సవాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ తమ అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్కు మద్దతుగా ఏకమయ్యాయి. ప్రతిపక్షం ఇప్పటికే ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద వేల మంది మద్దతుదారులను పిలిపించాయి. వారు కౌంటింగ్ను ప్రత్యక్షంగా వీక్షించి ఫలితాలను ప్రకటించేందుకు ఇలా చేసింది. కానీ, పోలీసులు చాలా కేంద్రాల నుంచి వీరిని వెళ్లగొట్టారని గోంజాలెజ్ వర్గం వెల్లడించింది.

**ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా రిజల్ట్స్: అమెరికా**

వెనిజులా అధ్యక్షుడిగా మధురో ఎన్నికవడంపై అమెరికా స్పందించింది. ఈ ఫలితాలు వెనిజులా ఓటర్ల తీర్పును ప్రతిబింభించలేదని యూఎస్ విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ తెలిపారు. కోస్టా రికన్ ప్రెసిడెంట్ రోడ్రిగో చావ్స్ కూడా అధికారిక ఫలితాలల్లో మోసం జరిగిందని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని చెప్పారు. ఈ ఫలితాలను నమ్మకం కష్టంగా ఉందని చిలీ అధ్యక్షుడు తెలిపారు. ఫలితాలపై సంప్రదింపుల కోసం తమ రాయబారిని సంప్రదించినట్టు పెరూ ప్రకటించింది.






# ఒలింపిక్స్ ఫుట్ బాల్ లో రచ్చ.. అర్జెంటీనాకు మొరాకో మచ్చ

సహజంగా క్రికెట్, టెన్నిస్ వంటి క్రీడల్లో మ్యాచ్‌లు హుందాగానే జరుగుతాయి. రగ్బీ, ఫుట్ బాల్ వంటి వాటిలో మాత్రం దూకుడు పెరిగి నానా రచ్చ జరుగుతుంది. ప్రపంచ కప్ మ్యాచ్‌లు అయినా.. యూరో, కోపా వంటి ఒకే ఖండం తలపడే దేశాల మ్యాచ్‌లు అయినా ఉద్రిక్తతలు సాధారణం. ఇప్పుడు ఒలింపిక్స్ వంతు. శుక్రవారం నుంచి పారిస్ ఒలింపిక్స్ జరగనుంది. అయితే, ఒలింపిక్స్ లో ఫుట్ బాల్ ను తొందరగానే నిర్వహిస్తారు. ఇలా ప్రపంచ చాంపియన్ అర్జెంటీనా, మొరాకోతో తలపడింది. ఈ మ్యాచ్‌లో 2-1తో మొరాకో నెగ్గడం ఓ సంచలనం అయితే.. అంతకుమించిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. రంగంలోకి ఫ్రాన్స్ తొలి ఈవెంటే.. ఒలింపిక్స్ కు రెండు రోజులు ముందే ప్రారంభమైన ఫుట్ బాల్ మ్యాచ్ లో రగడ, గందరగోళం నెలకొనడం గమనార్హం. మొరాకో అభిమానులు స్టేడియంలోకి దూసుకురావడంతో ఓ దశలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మ్యాచ్ ను సస్పెండ్ చేయాల్సి వచ్చింది.అసలు 2-2తో డ్రాగా ముగిసిందని అనుకుంటుండగా మొరాకో విజేత (2-1)గా నిలిచింది. ఈ మ్యాచ్ లో మొరాకోకు చెందిన రహిమి (45o2, 51వ) గోల్స్ కొట్టాడు. అయితే, 68వ నిమిషంలో అర్జెంటీనా ఆటగాడు సిమోన్ గోల్ కొట్టి ఆధిక్యాన్ని తగ్గించాడు. కానీ, ప్రపంచ చాంపియన్ జట్టుకు మరో గోల్ కొట్టడం దుర్లభమైంది. పారిస్ చుట్టూ వివాదాల ముసురు ఇంజురీ టైమ్ 16వ నిమిషంలో క్రిస్టియన్ మెదినా గోల్ చేయడంతో అర్జెంటీనా 2-2తో స్కోరు సమం చేసింది. అయితే, ఈ గోల్ సరైంది కాదని నిరసన తెలుపుతూ మొరాకో అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. అర్జెంటీనా ఆటగాళ్లపై నీళ్ల సీసాలు, వస్తువులను విసిరారు.

# ఒలింపిక్స్ ఛాంపియన్లు అన్నాచెల్లి ఒకరికి స్వర్ణం.. మరొకరు ఓటమి





పారిస్: వారిద్దరూ అన్నా-చెల్లెలు. పైగా జూడో ప్రపంచ ఛాంపియన్లు. ఈసారి పారిస్ ఒలింపిక్స్ ఒకరికి సంతోషాన్నివ్వగా.. మరొకరికి తీవ్ర నిరాశను మిగిల్చింది. వారే జపాన్‌కు చెందిన ఉటా అబే- హఫుమి అబే. వీరిద్దరూ టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లో స్వర్ణాలు గెలుచుకొన్నారు. చెల్లి ఉటా అండర్-52 కేజీల విభాగంలో స్వర్ణం దక్కించుకోగా.. అదేరోజు సోదరుడు అండర్ 66 కేజీల విభాగంలో పసిడి పతకం పొందాడు. ఇది వారి జీవితంలో మరువలేని తీపి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈసారి పారిస్‌లో కూడా అదే రికార్డును పునరావృతం చేస్తారని అభిమానులంతా భావించారు.

**చెల్లి ఓటమి..**

ఇక పారిస్ ఒలింపిక్స్‌లో కూడా ఆదివారమే వీరిద్దరి గేమ్స్ జరిగాయి. తొలుత చెల్లి ఉటా అబే మహిళల జూడోలో రెండో రౌండ్‌లోనే ఓటమి పాలైంది. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన డియోరా కల్డియోరవ చేతిలో ఓటమి పాలైంది. దీంతో ఆమె ఒక్కసారిగా మ్యాట్‌పై కుప్పకూలి రోదించింది. ఆమె సహాయక సిబ్బంది వచ్చి ఓదార్చేందుకు యత్నించినా.. ప్రయోజనం లేకపోయింది. అక్కడ ఉన్న జపాన్ మద్దతుదారులు ఉటా, ఉటా అంటూ నినాదాలు చేశారు.

# డ్రెస్సింగ్ రూమ్‌లో 2028 ఒలంపిక్స్ పైనే చర్చ

- పారిస్ ఒలంపిక్స్‌లో రాహుల్ ద్రవిడ్
- ఇండియా హౌస్‌ను సందర్శించిన రాహుల్
- పతకం అందుకోవాలని క్రికెటర్ల ఆశపడుతున్నారు
- పారిస్ మీడియా సమావేశంలో రాహుల్ ద్రవిడ్

పారిస్: ఒలంపిక్స్‌లో క్రికెట్ అరంగేట్రం కోసం ఆటగాళ్లు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అన్నాడు టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్. 2028 ఒలంపిక్స్ గురించి డ్రెస్సింగ్ రూమ్‌లో ఇప్పటినుంచే సీరియస్‌గా చర్చ నడుస్తోందని తెలిపాడు. పారిస్ ఒలంపిక్స్ కు వెళ్లిన ద్రవిడ్ అక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ అంశంపై పారిస్‌లో ఆదివారం ప్యానెల్ సమావేశాలు నిర్వహించారు. ఇందులో ద్రవిడ్ పాల్గొన్నాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "డ్రెస్సింగ్ రూమ్‌లో దీనిగురించి చర్చించడం విన్నా. 2026 టీ20 ప్రపంచకప్, 2027లో జరగబోయే వన్డే ప్రపంచకప్ మాదిరిగానే 2028 ఒలంపిక్స్ గురించి ఆటగాళ్లు మాట్లాడుకుంటున్నారు. ఈ విశ్వ క్రీడల్లో తాము భాగం కావాలని, పోడియంపై నిలబడి పతకం అందుకోవాలని క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. ఇందుకోసం ఇప్పటినుంచే సన్నద్ధత మొదలుపెట్టారు" అని మాజీ కోచ్ తెలిపాడు.

"ఈ మెగా సంబరంలో క్రికెట్ టోర్నీ ప్రారంభమయ్యాక.. భారత మహిళా, పురుషుల జట్లు కచ్చితంగా స్వర్ణం గెలుస్తాయని నేను బలంగా విశ్వసిస్తున్నా. ఒలింపిక్స్‌లో ఆడే అవకాశం ప్రస్తుతానికి నాకైతే లేదు. కానీ, ఏదోఒకరకంగా లాస్‌ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో భాగమయ్యేందుకు ప్రయత్నిస్తా. జట్టుతో కలిసి కుదరకపోతే కనీసం మీడియా జాబ్ అయినా చేస్తా" అని ద్రవిడ్ నవ్వుతూ తెలిపాడు.

**ఇండియా హౌస్‌ను సందర్శించి..**

ఒలింపిక్స్‌లో భారత్ తరఫున పాల్గొనే క్రీడాకారుల కోసం లా విల్లెట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'ఇండియా హౌస్ ను ద్రవిడ్ సందర్శించాడు. అథ్లెట్లకు అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఆటగాళ్లు, సిబ్బందితో ముచ్చటించారు. అంతకుముందు టెన్నిస్ పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లు రోహన్ బోపన్న- శ్రీరామ్ బాలాజీ మ్యాచ్‌ను ద్రవిడ్ గ్యాలరీలో కూర్చుని వీక్షించాడు.

**మను విజయం స్ఫూర్తిదాయకం..**





ఈసందర్భంగా పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన షూటర్ మను బాకర్ ను ద్రవిడ్ ప్రశంసించాడు. "టోక్యో ఒలింపిక్స్‌లో ఎదురైన వైఫల్యాన్ని దాటుకొని తాజా టోర్నీలో ఆమె అద్భుత ప్రదర్శన చేసింది. ఎన్నో త్యాగాలు, కఠిన శ్రమతోనే ఈ విజయం సాధ్యమవుతుంది. ఆమె విజయం స్ఫూర్తిదాయకం.ఎంతోమందిలో ప్రేరణ నింపుతుంది" అని ద్రవిడ్ మెచ్చుకున్నాడు.

# 14వ పుట్టినరోజుకు ముందే పారిస్‌లో స్వర్ణం

ఒలింపిక్స్‌లో మరో అద్భుతం చోటు చేసుకుంది. తన 14వ పుట్టినరోజుకు ముందు పారిస్ ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించిన అథ్లెట్.. 88 ఒలింపిక్స్ రికార్డ్‌ను సమం చేసింది. జపాన్‌కు చెందిన కోకో యోషిజావా గురించి మాట్లాడుతున్నాం. ఆమె 22 సెప్టెంబర్ 2024న తన 14వ పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకోనుంది. కానీ, అంతకుముందే ఆమె స్కేట్ బోర్డ్‌లో ఒలింపిక్ ఛాంపియన్‌గా మారింది. ఆమెతోపాటు రజతం, కాంస్యం సాధించిన ఆటగాళ్లు కూడా కేవలం 15, 16 ఏళ్ల వయసువారే కావడం గమనార్హం. కోకో యోషిజావా ఒలింపిక్ చరిత్రలో అతి పిన్న వయస్కురాలైన ఛాంపియన్‌గా మారే ఛాన్స్‌ను కొద్దిలో మిస్సయింది. ఎందుకంటే, ఈ 88 ఏళ్ల రికార్డు తృటిలో మిస్సయింది. సమ్మర్ ఒలింపిక్స్ చరిత్రలో అతి పిన్న



వయస్కుడైన ఛాంపియన్ ప్లేయర్ పేరు మార్జోరీ గెస్ట్రింగ్. ఈ అమెరికన్ అథ్లెట్ 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో స్ప్రింగ్‌బోర్డ్ డైవింగ్‌లో స్వర్ణం సాధించాడు. అప్పటికి అతని వయసు 13 ఏళ్ల 268 రోజులు మాత్రమే. కాగా, జపాన్ అథ్లెట్ కోకో యోషిజావా 13 ఏళ్ల 341 రోజుల్లో పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు.

# త్రుటిలో చేజారిన పతకం

- ఎయిర్ రైఫిల్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో అర్జున్ బబుతా
- 208.4 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచిన అర్జున్
- స్వర్ణం సాధించిన చైనా షూటర్ షెంగ్ లిహావో
- 252.2 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన షెంగ్

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ త్రుటిలో ఒక పతకం చేజార్చుకుంది. షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల ఫైనల్‌లో అర్జున్ బబుతా 208.4 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. ఒకదశలో రెండో స్థానంలో నిలిచిన అర్జున్ తర్వాత నాలుగో స్థానానికి పడిపోయి పతకాన్ని చేజార్చుకున్నాడు. అర్జున్ తన 13వ షాట్‌కు 9.9 పాయింట్లే సాధించాడు. తర్వాత పుంజుకున్న అతడు.. మళ్లీ 18వ షాట్‌కు 10.1 పాయింట్లు సాధించి నాలుగో స్థానానికి పడిపోయాడు. చివరి షాట్‌కు అర్జున్ 10.5 పాయింట్లు సాధిస్తే పతకం సాధించేవాడు. కానీ, 9.5 పాయిట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచాడు.

చైనా షూటర్ షెంగ్ లిహావో (252.2 పాయింట్లు) స్వర్ణం సాధించాడు.




దీంతో టోక్యో ఒలింపిక్స్‌లో అమెరికా షూటర్ షానర్ విలియమ్ (251.6 పాయింట్లు)ని అధిగమించి ఒలింపిక్స్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. స్వీడన్‌కు చెందిన లిండ్‌గ్రెన్ విక్టర్ (251.4 పాయింట్లు) రజత పతకం దక్కించుకున్నాడు. క్రోయేషియా మారిసిక్ మీరాన్ (230.0 పాయింట్లు) కాంస్యం సాధించాడు.

# మను బాకర్ శిక్షణకు ఎంత ఖర్చు చేశామంటే..

**శిక్షణలో ఆమె కృషి అపారం**
**రూ.2కోట్లు ఖర్చు చేసి జర్మనీ, స్విట్జర్లాండ్‌లకు పంపాం**
**తొలి పతకం అందించినందుకు అభినందించిన కేంద్ర మంత్రి**
**యువ షూటర్ మను బాకర్‌పై సర్వత్రా ప్రశంసలు**

పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన షూటర్‌గా మను బాకర్ ఘనత సాధించారు. 10మీ ఎయిర్ పిస్టల్‌లో కాంస్య పతకం సాధించిన ఈ 22 ఏళ్ల అమ్మాయి.. స్ఫూర్తిదాయక ప్రదర్శనతో కోట్లాది క్రీడాభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. దీంతో ఆమెపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆమెకు అభినందనలు తెలిపారు. పతకం వెనక ఆమె పడ్డ కష్టాన్ని, పొందిన శిక్షణ గురించి వివరించారు.

"పారిస్ ఒలింపిక్స్‌లో తొలి పతకాన్ని భారత్‌కు అందించి మను బాకర్



దేశం గర్వపడేట్లు చేశారు. తాను 'ఖేలో ఇండియా'లో భాగమని చెప్పారు. ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. దేశంలో క్రీడలకు మౌలిక సదుపాయాల కల్పన పెరిగింది. పాఠశాలలు, కళాశాలల స్థాయిలోనే క్రీడా నైపుణ్యాలను గుర్తించి.. తగిన శిక్షణ ఇస్తున్నారు. మంచి కోచ్‌లను నియమించి మెరుగయ్యేందుకు కృషి చేస్తున్నారు. టాప్స్ పథకం కింద ఆటగాళ్లు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఏర్పాట్లు చేశారు" అని వివరించారు."మనూ బాకర్ శిక్షణ కోసం ప్రభుత్వం దాదాపు రూ.2 కోట్లు ఖర్చు పెట్టింది. శిక్షణ కోసం జర్మనీ, స్విట్జర్లాండ్‌కు పంపించాం. ఆమెకు కావాల్సిన కోచ్‌ను నియమించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాం. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే ఆటగాళ్లందరికీ ఇదే విధంగా తోడ్పాటునందిస్తున్నాం. పారిస్ ఒలింపిక్స్‌లో ఇతర భారత క్రీడాకారులు కూడా గొప్పగా రాణిస్తారు" అని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంస్య పోరుకు మను బాకర్ జోడీ

**పారిస్ ఒలింపిక్స్‌లో షూటర్ల సత్తా**
**10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ముందడుగు**
**ఒలంపిక్స్‌లో మరో పతకం దిశలో మనూ జోడి**
**రేపు దక్షిణ కొరియా జోడీతో ఢీ**



పారిస్: భారత్ షూటర్ మను బాకర్ మరోసారి సత్తా చాటింది. 10మీ. ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో అర్హత సాధించి కాంస్య పోరుకు చేరుకుంది. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం ఖాయమయ్యేలా కన్పిస్తోంది. షూటింగ్ 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో మను బాకర్ సరబ్‌జోత్ సింగ్ జోడీ మూడో స్థానంలో నిలిచింది. కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది.

క్వాలిఫికేషన్ పోరులో టాప్-4లో నిలిచిన వారు ఫైనల్ పతక పోరుకు అర్హత సాధిస్తారు. ఇందులో మొదటి రెండు స్థానాల్లో ఉన్న వారు స్వర్ణం కోసం పోటీ పడతారు. అక్కడ ఓడిన వారికి రజతం లభిస్తుంది. ఇక, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నవారు కాంస్య పోరు కు తలపడుతారు. సోమవారం జరిగిన ఈ అర్హత మ్యాచ్‌లో మను-సరబ్‌జోత్ జోడీ 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. దీంతో మంగళవారం వారు దక్షిణకొరియా ద్వయంతో కాంస్య పతకం కోసం పోటీ పడనున్నారు. ఇందులో గెలిస్తే భారత్‌కు మరో పతకం దక్కుతుంది. ఇదే విభాగంలో పోటీ పడిన మరో భారత జోడీ రిథమ్-అర్జున్ చీమా పదో స్థానానికి పరిమితమైంది.

ఇప్పటికే 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల విభాగంలో మను బాకర్ కాంస్యం నెగ్గిన సంగతి తెలిసిందే. మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ పతకం గెలిస్తే ఒలింపిక్స్‌లో మను చరిత్ర సృష్టించినట్లే. ఈ విశ్వక్రీడల్లో ఒకటికి మించి పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఇద్దరే. ఒకరు రెజ్లర్ సుశీల్, మరొకరు షట్లర్ సింధు. వీళ్లిద్దరూ రెండేసి పతకాలు సాధించారు. కానీ ఒక్క ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఎవ్వరూ లేరు. ఆ అద్భుత ఘనత సాధించే అవకాశం ఇప్పుడు మను ముందుంది. కాగా.. ఆమె ఇంకా 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలోనూ పోటీ పడనుంది.

**ఫైనల్‌లో రమిత ఓటమి..**

ఇక, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో భారత షూటర్ రమిత జిందాల్ నిరాశపర్చింది. సోమవారం జరిగిన ఫైనల్ పోరులో ఆమె ఏడో స్థానానికి పరిమితమైంది. అటు బ్యాడ్మింటన్ మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్ప-తనీశా జోడీ ఓటమిపాలైంది. గ్రూప్ దశలో జపాన్ ద్వయంపై వరుస గేమ్‌లు కోల్పోయి ఈ విభాగం నుంచి నిష్క్రమించింది.

# 'కెప్టెన్‌గా ఉండాలని లేదు'

**సూర్యకుమార్ యాదవ్**



శ్రీలంకతో రెండో టి20 మ్యాచ్‌లో విజయం సాధించిన తరువాత టీమిం డియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తనకు కెప్టెన్‌గా ఉండాలని లేదని.. కేవలం ఓ నాయకుడిగా అందరూ గుర్తిస్తే చాలని అన్నాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్ తడబడుతున్నట్లు అనిపించిన సమయంలో కెప్టెన్‌గా సూర్యకుమార్ తీసుకున్న నిర్ణయాలు అద్భుతంగా పనిచేశాయని క్రికెట్ పండితులు అభిప్రాయపడుతు న్నారు.214 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక బ్యాటింగ్ ఓపెనర్లు పాథుమ్ నిస్సాంకా, కుసల్ మెండిస్ తమ అరాచక బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించారు. దీంతో శ్రీలంక ఈజీగా మ్యాచ్ గెలిచేస్తుందని అనుకున్నారంతా. తొమ్మిదో ఓవర్లో వికెట్ కోల్పోకుండా 84 పరుగులు సాధించిన శ్రీలంక ఓపెనర్లు ఇక గౌతమ్ గంభీర్, సూర్యకుమార్ శకానికి తొలిలోనే చేదు అనుభవం అందిస్తున్నట్లు అందరిలో భావన కలిగింది.పైగా ఈ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేవలం అయిదుగురు బౌలర్లు రంగంలోకి దిగడంతో సూర్యకుమార్ కు బౌలింగ్ విషయంలో పెద్దగా ప్రత్యామ్నాలు లేవు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అర్ష్‌దీప్ సింగ్ చేత బౌలింగ్ చేయించాలని సూర్యకుమార్ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఓవర్లో అర్షదీప్ మెండిస్ వికెట్ పడగొట్టి.. సూర్యకుమార్ సరైన నిర్ణయం తీసుకున్నాడని నిరూపించాడు. అయినా శ్రీలంక స్పీడు తగ్గలేదు.టీమిండియా మ్యాచ్ విజయం తరువాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రియాన్ పరాగ్ ని తాను నెట్ ప్రాక్టీస్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు చూశానని.. అతను అద్భుతంగా స్పిన్ బౌలింగ్ చేయగలడని తనకు నమ్మకుముందని తెలుపుతూ ఐపిఎల్ లో రియాన్ పరాగ్ బౌలింగ్ మ్యాజిక్ ని గుర్తు చేశాడు. అందుకే రియాన్ ఈ మ్యాచ్ లో ఒక ఎక్స్ ఫ్యాక్టర్ అని ప్రశంసించాడు.

# 170కి పైగా పతకాలతో గౌడియం స్కూల్ విజయం




హైదరాబాద్ : గౌడియం స్కూల్ జూలై 27 నుండి 28 వరకు గౌడియం స్పోర్టోపియాలో జిమ్‌క్విన్ 2024 ఆల్ ఇండియా జిమ్నాస్టిక్స్ స్థాయి వారీగా పోటీలను విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 600 మంది జిమ్నాస్ట్‌లు పాల్గొని విశేషమైన ప్రతిభను మరియు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 170 పతకాలతో గౌడియం స్కూల్ విజేతగా నిలిచింది. 1 మరియు 2 స్థాయిలలో, గౌడియం జిమ్నాస్ట్‌లు 98 స్వర్ణాలతో సహా 146 పతకాలను సాధించారు. 3, 4 మరియు 6 స్థాయిలలో విజయం కొనసాగింది, ఇక్కడ ఆరుగురు గౌడియం జిమ్నాస్ట్‌లు 24 పతకాలను సాధించారు, వాటిలో 15 స్వర్ణాలు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన అరబిందో ఫార్మా డైరెక్టర్ మదన్ మోహన్ రెడ్డి, నిత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారి ఉనికి ఈ కార్యక్రమానికి మరింత వైభవాన్ని చేకూర్చింది.




ఈ సందర్భంగా వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ శ్రీమతి కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. అథ్లెటిక్ నైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు సమగ్ర అభివృద్ధికి గాడియం స్కూల్‌కు ఉన్న అంకితభావానికి జిమ్‌క్యాన్ 2024 నిదర్శనం. పాఠశాల 10వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ మైలురాయిగా నిలుస్తోంది. దాని చరిత్ర, దేశంలో జిమ్నాస్టిక్స్ పోటీలకు కొత్త బెంచ్‌మార్క్‌ని నెలకొల్పుతుంది, రాబోయే సంవత్సరాల్లో ఈ అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగించడానికి పాఠశాల ఎదురుచూస్తోంది."

# ఆమె నాకు స్ఫూర్తి

**పతకానికి ఆమె అన్ని విధాల అర్హురాలు**
**నేను ఓడినా ఎన్నో విషయాలు నేర్చుకున్నా**
**భవిష్యత్‌లో మరింత మెరుగవుతా:రమిత జిందాల్**
**తన అనుభవాలు మీడియాతో పంచుకున్న రమిత**

పారిస్: పారిస్ ఒలింపిక్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మహిళల విభాగంలో భారత షూటర్ రమిత జిందాల్ నిరాశపర్చింది. సోమవారం జరిగిన ఫైనల్ పోరులో ఆమె ఏడో స్థానానికి పరిమితమైంది. తొలిసారి ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొన్న ఆమె.. తాను ఓడినప్పటికీ ఎన్నో విషయాలు ఇక్కడ నేర్చుకున్నానని తెలిపారు. తన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు.

"ఇక్కడ పోటీల అనుభవం ఎంతో బాగుంది. ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. భవిష్యత్‌లో మరింత మెరుగయ్యేందుకు వీటిని ఉపయోగించుకుంటాను" అని రమిత తెలిపారు.షూటింగ్‌లో కాంస్యం గెలిచిన మను బాకర్‌పై రమిత ప్రశంసలు కురిపించారు. తనతోపాటు చాలా మందికి స్ఫూర్తి అని అన్నారు. మను బాకర్ ఎంతో కష్టపడతారని.. ఈ పతకానికి పూర్తి అర్హురాలు అని పేర్కొన్నారు. ఆమె అంకితభావం, విజయాలకు అందరూ గర్వపడతారన్నారు. "మను మెడల్ సాధించిన తర్వాత మరింత విశ్వాసం పెరిగింది. ఆమె పతకం గెలిచినప్పుడు .. మేం కూడా సాధిస్తామనే ప్రేరణ మాలో కలిగింది" అని ఆమె వెల్లడించారు.

"మను బాకర్ నాకు స్ఫూర్తి. నేను నా కెరీర్ ప్రారంభించినప్పుడు ఆమె



అప్పటికే టోక్యోలో ఉంది. మంచి ఫామ్‌లో కూడా ఉంది. ఆమెను నేను చాలా కాలంగా చూస్తున్నాను. ఇక షూటింగ్ విభాగంలో అందరూ ఎంతో శ్రమించారు. జట్టు మంచి ఫామ్‌లో ఉంది. మరిన్ని పతకాలు వచ్చే అవకాశం ఉంది" అని రమిత జిందాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం ఖాయమయ్యేలా కన్పిస్తోంది. షూటింగ్ 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్‌లో మను బాకర్ రబ్‌జోత్ సింగ్ జోడీ మూడో స్థానంలో నిలిచింది. కాంస్యం బరిలో చోటు దక్కించుకుంది.

# "రాజా సాబ్" ఫ్యాన్ ఇండియా గ్లింప్స్

## కేంద్రమంత్రి శ్రీనివాసవర్మకు ఎఫ్ఎన్‌సిసి ఘన సత్కారం



సౌత్‌లోనే నెంబర్ వన్ స్థానంలో నిలబడి ఎన్నో మంచి కార్యక్రమాలు, నిర్వహిస్తున్న సంస్థ ఎఫ్ ఎన్ సి సి. ఈ ఆదివారం సాయంత్రం ఏపీ పార్లమెంట్ సభ్యులు, ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ గారిని ఘనంగా సత్కరించిన ఎఫ్ ఎన్ సి సి కార్యవర్గం సెక్రెటరీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ వి. వి. ఎస్. ఎస్. పెద్దిరాజు, ట్రెజరర్ బి. రాజశేఖర్ రెడ్డి, జే. బాలరాజుగారు, ఏడిద రాజా, సామా ఇంద్రపాల్ రెడ్డి, మరియు ఎఫ్. న్.సి.సి ఫార్మర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నటులు మాగంటి మురళీమోహన్, సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రెటరీ కె.ఎల్. దామోదర్ ప్రసాద్, తెలుగు నిర్మాతల మండలి సెక్రెటరీ టి. ప్రసన్నకుమార్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సాపూర్ పార్లమెంట్ సభ్యులు, ఉక్కు మరియు భారీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ : సౌత్ లోనే నెంబర్ వన్ క్లబ్‌గా ఫిల్మ్ నగర్ క్లబ్‌కి పేరు వుంది. ఎఫ్ ఎన్ సి సి ఎప్పుడు మంచి కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తూ ఉంటుంది.



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ఫ్యాన్ ఇండియా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ అందరినీ థ్రిల్ చేస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్‌లో ఛార్మింగ్ గా కనిపించారు. "రాజా సాబ్" సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తున్నారు. "రాజా సాబ్" సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో విడుదల చేయబోతున్నట్లు ఫ్యాన్ ఇండియా గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు. బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్ మూవీస్‌తో సక్సెస్‌కు కేరాఫ్‌గా మారిన ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడ కుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది. "రాజా సాబ్" సినిమా షూటింగ్ 40 పర్సెంట్ పూర్త యింది. ఆగస్టు 2వ తేదీ నుంచి మరో భారీ షెడ్యూల్ ప్రారం భించబోతున్నారు. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ప్రభాస్‌ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయబోతున్నారు డైరెక్టర్ మారుతి.

## 'అలనాటి రామచంద్రుడు'
### క్లాసిక్, యూనివర్సల్ లవ్ స్టోరీ: మోక్ష

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటిస్తున్న లవ్ ఎంటర్ టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మోక్ష విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. నేను బెంగాలీ అమ్మాయిని. కోల్‌కాతా నుంచి వచ్చాను. తెలుగులో నా మొదటి సినిమా లక్కీ లక్ష్మణ్. అలనాటి రామచంద్రుడు నా రెండో సినిమా. గత రెండేళ్ళుగా తెలుగు మలయాళం తమిళ పరిశ్రమల్లో పని చేస్తున్నాను. తెలుగు అర్ధం అవుతుంది. మాట్లాడటం కూడా చాలా వరకూ వచ్చింది. అలనాటి రామచంద్రుడు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అలనాటి రామచంద్రుడులో నా క్యారెక్టర్ పేరు ధరణి. ఇదొక కమర్షియల్ పోయిటిక్ మూవీ. ట్రైలర్ చూస్తే బ్యూటీఫుల్ పోయిట్రీ వుంటుంది. నా క్యారెక్టర్ చాలా హైపర్, అల్లరిగా వుంటుంది, దర్శకుడు ఏం చెప్పారో అదే అద్భుతంగా ప్రజెంట్ చేశారు. చాలా బ్యూటీఫుల్ క్యారెక్టరైజేషన్, ప్రతి అమ్మాయి రిలేట్ చేసుకునేలా వుంటుంది. ఈ సినిమాలో నాకు చాలా మంచి డైలాగులు వున్నాయి.ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాం. సెకండ్ హాఫ్ కంప్లీట్‌గా మనాలిలో వుంటుంది. షూటింగ్‌లో చాలా ఛాలెంజ్స్ ఎదురుకున్నాం. వింటర్‌లో మైనస్ డిగ్రీలలో షూటింగ్ చేశాం. ఈ కథలో నేచర్ ఒక ఫీలాసఫీగా వుంటుంది, ఆ నేచర్ క్యాప్చర్ చేయడం సవాల్ గా అనిపించింది. ఇందులో హీరో క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్‌గా సరిపోయే టైటిల్ ఇది. ఇందులో తనది స్వార్ధం లేని ప్రేమ.



## రొమాంటిక్ మెలోడీ ఆఫ్ ది సీజన్
# డబుల్ ఇస్మార్ట్

డబుల్ ఇస్మార్ నుంచి మొదటి రెండు సింగిల్స్ ఆడియన్స్‌ని అద్భుతంగా అలరించి వైరల్ హిట్స్ అయ్యాయి. లీడ్ పెయిర్ రామ్ పోతినేని, కావ్య థాపర్ ల థర్డ్ సింగిల్ క్యా లఫ్డా విడుదలతో ఈ మాన్‌సూన్ మరింత రొమాంటిక్ మారింది. క్యా లఫ్డా ఒక అద్భుతమైన ట్రాక్, డిఫరెంట్ అండ్ యూనిక్ కంపోజిషన్‌తో ఇన్స్టంట్ ఇంపాక్ట్ చూపిస్తుంది. డైనమిక్ వోకల్స్‌తో పెర్ఫార్మెన్స్ టెక్నో బీట్‌లను అద్భుతంగా బ్లెండ్ చేశారు సంగీత దర్శకుడు మణి శర్మ. ఈ పాట ఇన్స్టంట్‌గా లిజినర్స్ కు ఎనర్జీ ఇస్తుంది. వెరీ లైవ్లీ మూడ్ లో అలరించింది. ట్రాక్ బ్యాలెన్స్ హుక్ లైన్‌ను కలిగి ఉంది, ప్రోగ్రామింగ్ సూపర్ కూల్ ఫ్లెయిర్‌తో వుంది. పాట మొత్తం చార్మ్ ని యాడ్ చేసింది. క్యా లఫ్డా ఎంజాయ్ బుల్ మాత్రమే కాకుండా మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తోంది. ధనుంజయ్ సీపాన, సింధూజ శ్రీనివాసన్ రొమాంటిక్ టచ్‌తో తమ వోకల్స్ అందించారు.



# ఒదెల2
## క్లైమాక్స్ షూట్



తమన్నా భాటియా మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ ఒదెల-2 కోసం మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌తో కలిసి ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ఒదెల రైల్వే స్టేషన్ సీక్వెల్‌గా వస్తున్న ఈ మూవీని విజనరీ అశోక్ అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్, గ్లింప్స్, షెడ్యూల్డ్ వర్కింగ్ వీడియోకి ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది, సీక్వెల్‌పై ఎక్సయిట్మెంట్‌ని పెంచింది. ప్రస్తుతం, ఈ హైబడ్జెట్ మల్టీ లింగ్వల్ మూవీ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలోని ఒదెల మల్లన్న టెంపుల్‌లో ఇంటెన్స్ క్లైమాక్స్ షూటింగ్‌తో జరుగుతోంది. అత్యంత కీలకమైన మ్యాసీవ్ టెంపుల్ సెట్‌ని హైబడ్జెట్‌తో నిర్మించారు. తమన్నా, ఇతర నటీనటులతో పాటు 800 మంది జూనియర్ ఆర్టిస్టులు కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హైదరాబాద్ బోనాలు ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. చీర కట్టుకుని, తమన్నా భాటియా తలపై బోనం మోస్తూ అద్భుతంగా కనిపించింది. కోఇన్సీడెంట్ గా, బోనాల సంబరాలు జరుగుతున్నప్పుడు బోనాల ఎపిసోడ్‌ను షూట్ చేస్తున్నారు.

## ఉషా పరిణయం సక్సెస్ చేయాలి
### హీరో సాయి దుర్గ తేజ్

నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్‌భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఉషాపరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య



ముఖ్యతారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా కె.విజయ్‌భాస్కర్ మీడియాతో ముచ్చటించారు ఆ విశేషాలివి. ఈ నేపథ్యంలో ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ 'తన్వీ ఆకాంక్షకు అన్నయ్యగా ఈ ఫంక్షన్‌కు వచ్చాను. విజయ్‌భాస్కర్ దర్శకత్వలో నేను ప్రేమకావాలి అనే సినిమా చేయాల్సింది అది మిస్ అయ్యింది. ఆది సాయికుమార్ నా రేయ్ చేయాలి.. ఆది ప్రేమకావాలి చేశాడు. నేను రేయ్ చేశాను. అలా మారిపోయింది. కమల్ నాకు జిమ్‌లో పరిచయం మంచి హార్డ్‌వర్కర్. ఈ రోజు హీరోగా చేయడం హ్యాపీగా వుంది. ఆర్.ఆర్.ధ్రువన్ సంగీతం చాలా బాగుంటుంది. ఆల్ దబెస్ట్ . నాకు ఎంతో ఆప్తుడు అయిన సతీష్ అన్న కూతురు ఈ చిత్ర హీరోయిన్ తన్వీ. తన్వీ కూడా మా రికమండేషన్‌తో ఈ సినిమా చేయడం లేదు. ఎంతో కష్టపడి షార్ట్ ఫిల్మ్ చేసి ఈ అవకాశం పొందింది. కొత్తవాళ్లతో చేస్తున్న ఈ సినిమా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తే..ఇలాంటి కొత్త సినిమాలు మరిన్ని వస్తాయి. విజయ్‌భాస్కర్ గారికి మంచి విజయా చేకూరాలి' అన్నారు.

## కథను నమ్మిన నిర్మాతలకు హ్యాట్సాఫ్.. అజయ్ ఘోష్

అజయ్ ఘోష్, చాందినీ చౌదరిలు ప్రముఖ పాత్రల్లో నటించిన మ్యూజిక్ షాప్ మూర్తి చిత్రానికి థియేటర్లో మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. థియేటర్లో సినిమాను చూసిన ప్రతీ ఒక్కరూ ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. బరువెక్కిన గుండెతో థియేటర్ నుంచి బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్, ఈటీవీ విన్‌లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియా ప్రతినిధుల సమక్షంలో ఈ సినిమా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో



దర్శకనిర్మాతలతో పాటు చిత్ర యూనిట్ పాల్గొంది. ఈ సందర్భంగా నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. 'ప్రతి మనిషి జీవితంలో జరిగే కథనే ఇది. సక్సెస్ అయిన వారెవరైనా ఎన్నో కష్టాలు దాటుకొని వచ్చి ఉంటారు. ఈ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు పేరు పేరునా కృతజ్ఞతలు. ఈ సినిమాలో నటించిన నటీనటులందరూ ఎంతో కో-ఆపరేటివ్‌గా పని చేశారు. ఓ ఫ్యామిలీలా అందరం కలిసి ఈ సినిమాను రూపొందించాం. నన్ను తెలుగు తెరపై చూపించిన మొదటి దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ గారు ఈ సినిమా చూసి నాకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. ఫ్యామిలీ ఎమోషన్స్ బాగున్నాయని చెప్పారు. ఇది చాలా ఆనందదాయకమైన విషయం. ఈ సినిమా కథను నమ్మి డబ్బు పెట్టిన నిర్మాతలకు సెల్యూట్. శివ సినిమాను బాగా రూపొందించారు. ఈ సినిమాలోని చాలా సీన్స్ నా నిజ జీవితంలో జరిగినవే. డైరెక్షన్ స్టాఫ్ మొత్తానికి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం పని చేసిన ఇన్‌ఫ్లుయన్సర్లు, పీఆర్ఓ సతీష్ గారికి కృతజ్ఞతలు' అన్నారు.

## కన్నప్పలో మధుబాల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన్‌బాబు, మోహన్‌లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల వంటి వారు నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఈ సినిమాలో భాగమ వుతున్నారు. ఇక ఈ సినిమా నుంచి బయటకొస్తున్న ఒక్కో అప్ డేట్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కన్నప్ప సినిమా నుంచి మధుబాల లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్ పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా వదిలిన ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసింది. మూవీ నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప మీద అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. అనేక మంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది."కన్నప్ప" సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మల్చుతున్నారు.



## 'భవనమ్' కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న హారర్ కామెడీ

అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆగస్ట్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ని నిర్వహించింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సప్తగిరి మాట్లాడుతూ... సూపర్ గుడ్ ఫిల్మ్స్ సంస్థ 95 వ సినిమాగా ఇంతమంది కమెడియన్స్ ని పెట్టుకొని తొలిసారి వారి నిర్మాణంలో హారర్ కామెడీ సినిమా చేశారు చేశారు. సూపర్ గుడ్ ఫిల్మ్స్‌లో పని చేయాలనే కోరిక ఈ సినిమాతో నెరవేరింది. మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడు బాలాచారి కూరెళ్లగారికి థాంక్ యు. ఆర్ బి చౌదరిగారు చాలా సపోర్ట్ చేశారు.



## పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో "దీక్ష"

ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్ నిర్మాత. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు దర్శక నిర్మాత ఆర్ కే గౌడ్. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్, నటుడు జేవీఆర్, నటి తులసి, అనూష పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ – మా 'దీక్ష'సినిమా షూటింగ్ పూర్తయింది. గ్రాఫిక్ వర్క్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. "దీక్ష" ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్ తో మూవీని తెరకెక్కించాం ఈ మూవీలో హీరో కిరణ్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. ఆయనకు



హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. అలాగే జేవీఆర్‌గారు ఓ కీ రోల్ చేశారు. ఆయనకు ధర్మవరపు సుబ్రహ్మణ్యం లాంటి ఇమేజ్ వస్తుంది. తులసి, అనూష ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. అందంగా తెరపై కనిపిస్తారు. వారికి కూడా ఈ సినిమా మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. కిరణ్ , జేవీఆర్ గారు మా నెక్ట్ మూవీ మహిళా కబడ్డీ సినిమాలనూ నటించబోతున్నారు. 'దీక్ష' సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన తర్వాత మహిళా కబడ్డీ సినిమాను లాంఛ్ చేస్తాం అన్నారు.

## 'పరదా' నుంచి రత్నమ్మగా ఫస్ట్‌లుక్

"సినిమా బండి"సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల తన రెండవ చిత్రం 'పరదా'తో మరో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతున్నారు. లేడి ఓరియెంటెడ్ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, వెర్సటైల్ దర్శన రాజేంద్రన్, ప్రముఖ నటి సంగీత లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ రత్నమ్మగా సంగీత క్యారెక్టర్ ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. హోమ్లీగా కనిపించిన సంగీత ఫస్ట్ లుక్ ఆకట్టుకుంది. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మాతలుగా ఆనంద మీడియా ఈ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కొన్ని గ్రామాలలోని అద్భుతమైన ప్రదేశాలలో ఈ సినిమా షూటింగ్ జరుపుకుంది. గోపీ సుందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044